# తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త






## దేవదేవుని ఆశీస్సులకు తిరుమలకు మంత్రిధర్మాన

తిరుమల, డిసెంబర్ 14(ప్రభాతవార్త ప్రతినిధి:



దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సుల కోసం రాష్ట్ర రెవెన్యూశాఖామంత్రి ధర్మానప్రసాదరావు బుధవారం రాత్రితిరుమలకు చేరుకున్నారు. ఇక్కడి శ్రీకృష్ణ అతిధిగృహం వద్ద టిటిడి ఓఎస్‌డి రామకృష్ణ, సివిఎస్‌ఓ నరసింహకిశోర్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. రాత్రికి ఇక్కడే బసచేసి గురువారం ఉదయం విఐపి బ్రేక్ సమయంలో వెంకన్నను దర్శించుకోనున్నారు.

## తిరుమలలో తలైవా



వెంకన్న దర్శనం కోసం బుధవారం రాత్రి తిరుమలకు చేరుకున్న సినీనటుడు, సూపర్‌స్టార్ రజనీకాంత్

### తుఫాన్ బాధితులకు
# ప్రభుత్వం చేయూత అందిస్తుంది

**జిల్లా కలెక్టర్ హరినారాయణన్**
**ప్రతి సెంటు వదలక పంట నష్టం అంచనాలు**



కుప్పం/రామకుప్పం, డిసెంబర్ 14 ప్రభాతవార్త

మాండస్ తుఫాను ప్రభావంతో నష్టపోయిన రైతులు ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం చేయూత అందిస్తుందని జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ భరోసా ఇచ్చారు. బుధవారం వి.కోట మండలం పెద్ద భరిణేపల్లి, రామకుప్పం మండలం గొరివిమాకులపల్లిలో జడ్పీఛైర్మన్ శ్రీనివాసులు, చిత్తూరు ఎమ్మెల్సీ భరత్‌లతో కలసి జిల్లా కలెక్టర్ పర్యటించి తుఫాను ధాటికి దెబ్బతిన్న పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గొరివిమాకులపల్లిలో రైతులు శ్రీనివాస్, మునిరెడ్డిలకు చెందిన బంగాళాదుంప, మొక్కజొన్న పంటలను పరిశీలించారు. వి.కోట మండలం పెద్ద భరిణేపల్లి, పత్రపల్లి, నెర్నిపల్లిలో మొక్కజొన్న, బంగాళాదుంప, పట్టు పంటలను కలెక్టర్ పరిశీలించారు. రామకుప్పం మండలంలో 2.80 హెకా ్టర్లలో వరి, 16.80 హెక్టార్లలో మొక్కజొన్న పంట దెబ్బతిన్నట్లు ఎఓ కలెక్టర్‌కు వివరించారు. అనంతరం కెంపసముద్రం హైస్కూల్‌లో జరుగుతున్న నాడు -నేడు పనులను కలెక్టర్ పరిశీలించారు. కొన్ని పనులు ప్రారంభించకపోవడంపై ఎఇ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈసందర్భంగా స్థానిక నేతలు మాట్లాడుతూ రామకుప్పం నుంచి లారీలు అధికంగా వెళ్తుంటాయని లారీలు జాతీయ రహదారిలో వెళ్లేలా చూడాలని కలెక్టర్‌ను కోరారు. వెంటనే కలెక్టర్ డిటిసికి ఫోన్‌లో తగు ఆదేశాలు ఇచ్చారు. అనంతరం బైపరెడ్లపల్లి సచివాలయంను తనిఖీ చేశారు. రోడ్లను శుభ్రం చేయాలని, ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా తగు చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే గర్భవతులు, పిల్లలకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు. కార్యక్రమంలో కుప్పం మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్, తహశీల్దార్ సురేష్‌బాబు, ఎంపిడిఓ రాధాకృష్ణ, ఎంపిపి సుబ్రమణ్యం, జడ్పీటిసి నితిన్‌రెడ్డి, ఎంఇఓ మహబూబ్ బాషా, సర్పంచులు మురళి, ఆనంద్ పాల్గొన్నారు.

# పూడ్చని గండ్లు - కుళ్లుతున్న వరిపైరు

**పులివేంద్ర వద్ద గట్లు తెంచుకొని పారిన కాళంగి - ఏళ్లు గడుస్తున్నా గండ్లు పూడ్చని జలవనరుల శాఖ - వందలాది ఎకరాల్లో పాడైపోయిన వరిపంట**

తడ, డిసెంబర్ 14 ప్రభాతవార్త

కాళంగి నది దక్షిణం వైపున పొంగిపొర్లడంతో వందలాది ఎకరాలలో వరిపంట కుళ్లి పాడైపోయింది. తడ మండల పరిధిలో రెండేళ్ల ముందు పడిన గండ్లు గురించి జలవనరుల శాఖ పట్టించుకోలేదు. కనీసం తాత్కాలిక మరమ్మతులు కూడా చేపట్టలేకపోయారు. రైతులు ఎన్నిసార్లు మొత్తుకున్నా స్పందన లేదని పలువురు పేర్కొన్నారు. తడ మండలం పులివేంద్ర, సుందరపురం, కొండూరు, గ్రద్దగుంట గ్రామాల సమీపాలలో నీళ్లు ఇటీవలి మాండోస్ తుపాను సమయంలోనూ పొలాల మీదకు ఎగబడ్డాయి. ఆ ప్రాంతంలో వరిపైరు ఇప్పటికీ నీళ్లలోనే నానుతోంది. లేత పైరు కుళ్లిపోయింది. ముదురు వరిపైరు సైతం మునిగిపోయింది. ఈ ప్రభావం చేనిగుంట కాళంగి గ్రాయను వద్ద పొలాల దాకా కనిపిస్తోంది. కాళంగి వరద ఉధృతికి కాళంగి నదికి ఒకవైపు పొలాలన్నీ జలమయమై రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ నష్టం ఎంత తీవ్రంగా ఉందంటే వ్యవసాయశాఖ అధికారులు కూడా ఆ ప్రాంతాలకు వెళ్లి పంట నష్టం అంచనా వేయడానికి ఇబ్బంది పడుతున్నారు. గత మూడురోజులుగా ఈ గ్రామాలకు అధికారులు వెళ్లలేకపోయారు. గురువారం నుంచి ఎన్యుమరేషన్ జరుపుతామని వ్యవసాయశాఖ అధికారులు చెప్తున్నారు.

**ఇరిగేషన్ అధికారులతో సంజీవయ్య సమావేశం**

సూళ్లూరుపేట నియోజకవర్గంలోని పలు మండలాల్లో మాండోస్ తుపాను ప్రభావంతో జలవనరుల శాఖకు జరిగిన నష్టాన్ని అంచనా వేయాలని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అధికారులకు సూచించారు. ఆయన ఆరు మండలాల అధికారులతో సమావేశమయ్యారు. చెరువులు, కాలువలు, నదులు తెగిపోయిన చోట వెంటనే మరమ్మతులు చేపట్టడానికి ఉన్నతాధికారులకు నివేదికలు అందించాలన్నారు. ఎఫ్‌డిఆర్ నిధులు వెచ్చించడానికి జిల్లా కలెక్టర్‌కు తెలియజేయాలని చెప్పారు. గూడూరు ఇఇతో పాటు ఇద్దరు డిఇలు, పలువురు ఏఇలు సమావేశంలో పాల్గొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కాళంగి నది గండ్ల గురించి పట్టించుకోవాలని, ఈ ఎండా కాలంలో అయినా వాటిని పూడ్చి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.





తడ మండలం పులివేంద్ర వద్ద వరద పారడంతో పాచిపోయిన వరిపైరు

## ఎర్రచందనం అక్రమరవాణా కట్టడికి క్షేత్రస్థాయిలో చర్యలు



తిరుపతి, డిసెంబర్ 14(ప్రభాతవార్త:

శేషాచలంలో విలువైన ఎర్రచందనం స్మగ్లింగ్‌ను అరికట్టేందుకు, స్మగ్లర్లు అడవిలోకి రాకుండా అడ్డుకునేందుకు అటవీశాఖ టాస్క్‌ఫోర్స్ విభా గం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా జిల్లావ్యాప్తంగా ఉన్న అటవీశాఖ చెక్‌పోస్టుల్లో పనితీరును టాస్క్‌ఫోర్స్ ఎస్‌పి చక్రవర్తి స్వయంగా బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో సిబ్బంది పనితీరు, అప్రమత్తతపై ఆరా తీశారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై మరింత నిఘా వుంచాలన్నారు.

### కోర్టు పెండింగ్ కేసుల
# పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

**జిల్లాలో వేగవంతంగా రీ సర్వే నిర్వహించాలి**
**క్షేత్రస్థాయి పిఓఎల్ఆర్‌పై శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ వెంకటరమణారెడ్డి**



తిరుపతిరూరల్, డిసెంబర్ 14 ప్రభాతవార్త:

జిల్లాలోని వివిధ కోర్టులతో పాటు హై కోర్టులో పెండింగ్‌లో వున్న కేసులు కంటెమ్ట్‌కు రాకుండా కేసులపై దృష్టి సారించి పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని ఆర్డీఓలను, తహశీల్దార్స్‌ను తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకట రమణారెడ్డి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరములో రీ సర్వే వేగవంతానికి ఒకరోజు శిక్షణా కార్యక్రమం, పెండింగ్ కేసుల పరిష్కారంపై కలెక్టర్ దిశా నిర్దేశం చేసారు. ఈ శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ క్షేత్రస్థాయి అధికారులు, ఆర్.డి.ఓ.లు, తహశీల్దార్స్ కలెక్టరేట్ రెవెన్యూ విభాగంతో సమన్వయం చేసుకుని ప్రభుత్వ న్యాయవాదులతో సంప్రదించి సకాలంలో కౌంటర్ ఫైలింగ్ చేయాలని సూచించారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏపిఓఎల్‌సిఎంఎస్ పోర్టల్ ఏర్పాటు చేసిన నేపథ్యంలో ప్రతిరోజు అధికారులు తమ పరిధిలోని కేసులను పరిశీలించి కంటెమ్ట్‌కు రాకుండా నివేదికలు ప్రభుత్వ న్యాయవాదికి అందించే విధంగా ఉండాలని ఆదేశించారు. కేసులకు సంబంధించి కోర్టు ఉత్తర్వులకు అప్పీలు వెళ్ళుటకు అవకాశం ఉందా లేదా అమలు చేయాల్సి ఉంటే సకాలంలో అమలు చేయాలన్నారు. రెవెన్యూ సమస్యలతో వచ్చే ఫిర్యాదుదారులకు సకాలంలో స్పందించి పరిష్కారం చూపాలన్నారు. ఎప్పటికప్పుడు అప్రమత్తతో వ్యవహరించి కోర్టులో ఫైల్ చేయాల్సిన ప్రతులు సంబంధిత జి.పిలతోను సమన్వయం చేసుకుంటూ కేసు కౌంటర్ ఫైల్ అయ్యేలా చూడాలని, అయ్యిందా లేదా అని కూడా తప్పకుండా కన్ఫర్మ్ చేసుకోవాలన్నారు. జిల్లాలో రీ సర్వేకి సంబంధించి భూ రికార్డుల స్వచ్ఛీకరణ (శ్రీ-పిఓఎల్ఆర్ క్షేత్రస్థాయిలో ప్యూరిఫికేషన్ ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్) జిల్లాలో 1051 గ్రామాలకు గానూ ఇప్పటివరకు 69 గ్రామాలలో రీ సర్వే పూర్తి చేయగలిగామని మిగిలిన గ్రామాలలో ఫ్రీడ్రోన్ సర్వే, గ్రౌండ్ ట్రూథింగ్, నోటీసు 19 వంటివి చేపట్టాలన్నారు. ఏక కాలంలో మిగిలిన గ్రామాలలో రీ సర్వే చేయడానికైనా సిద్దంగా ఉండాలని, అందుకోసం గూగుల్ ఎర్త్, జియో ట్యాగింగ్ వంటివి వేగవంతం చేయడానికి నేడు ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలని, సందేహాలను నివృత్తి చేసుకుని సిద్దంగా ఉండాలన్నారు. గ్రామ సర్వేయర్, విఆర్వో ఏ ఇద్దరితో టీంలు ఏర్పాటు చేసుకుని రోజుకు వారి సామర్థ్యాన్ని క్షేత్రస్థాయి స్థితిగతులను బట్టి 30 నుండి 40 లేదా అంత కంటే ఎక్కువ ఎకరాలు కేటాయించి గ్రామంలోని అన్ని సర్వే నెంబర్స్‌కు సర్వే చేసే విధంగా పర్యవేక్షించాలన్నారు. రీ సర్వే సమయంలో సర్వే చేస్తున్న భూమికి సంబంధించి ముందుగా చుట్టుపక్కల భూముల సర్వే నెంబర్స్ గల యజమానులకు నోటీసులు అందజేసి సర్వే చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఓ. జయరాములు, జిల్లాలోని ఆర్డీఓలు కనకనరసారెడ్డి, రామారావు, రోజ్‌మాండ్, కిరణ్‌కుమార్, వివిధ మండలాల తహశీల్దార్లు, సర్వేయర్లు పాల్గొన్నారు.

# కమిషనర్ వర్సెస్ హెల్త్ ఆఫీసర్

**డైరెక్టర్ ఆఫ్ హెల్త్ నుండి ఆర్డర్ తెచ్చుకొన్నప్పటికీ విధుల్లో చేర్చుకోని కమిషనర్**
**- నెల రోజులుగా కుర్చీ ఖాళీ**

చిత్తూరు, ప్రభాతవార్త:

చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో అధికారుల మధ్య పంతాలు, పట్టింపులు అధికమయ్యాయి. అధికారులపై మున్సిపలల్ పాలకవర్గంకు పెద్దగా పట్టు లేకపోవడంతో ఇక్కడ ఉత్పన్నం అయ్యే ప్రతి సమస్యను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చక్కదిద్దాల్సి వుండటంతో ఇక్కడ విధులు నిర్వర్తించే ఉన్నత అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వున్నాయి. ఫారిన్ సర్వీసు కింద డైరెక్టర్ ఆఫ్ హెల్త్ చిత్తూరు మున్సిపల్ హెల్త్ ఆఫీసర్‌గా డాక్టర్ అనిల్‌కుమార్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసి పది రోజులు అవుతున్నప్పటికీ ఆ ఉత్తర్వుల మేరకు మున్సిపల్ హెల్త్ ఆఫీసర్‌ను విధుల్లో చేర్చుకొన్నట్లు ఉత్తర్వులు ఇవ్వడానికి కమీషనర్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహిరస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ వ్యవహారంపై మున్సిపల్ కమీషనర్, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ మధ్య గత పది రోజులుగా అంతరుధ్యం జరుగుతుంది. నియామక ఉత్తర్వులను హెల్త్ ఆఫీసర్ కమీషనర్‌కు అందించడంతో ఆయన పది రోజులుగా కార్యాలయంకే పరిమితం అయ్యారు. మున్సిపాల్టీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో ఆరోగ్య విభాగంను పర్యవేక్షించడానికి సాధారణంగా కలెక్టర్ సారధ్యంలోని జిల్లా సెలెక్షన్ కమిటీ మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ల నియామకంను చేపడుతుంది. ఏడాదిన్నర క్రితం చిత్తూరు మున్సిపల్ హెల్త్ ఆఫీసర్‌గా కలెక్టర్ సారధ్యంలోని జిల్లా సెలక్షన్ కమిటీ డాక్టర్ అనిల్‌కుమార్‌ను నియమించడంతో ఆయన హెల్త్ ఆఫీసర్‌గా విధుల్లో చేరారు. మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ విధులు మున్సిపల్





కమీషనర్ పర్యవేక్షణలో నిర్వర్తించాల్సి రావడంతో ఆ మేరకు ఏడాదిన్నర కాలంగా డాక్టర్ అనిల్‌కుమార్ ఆమె పర్యవేక్షణలోనే నగర పరిధిలో పారిశుధ్య కార్యక్రమాలతో పాటు ఆరోగ్య సమాజ ఆవిష్కరణకు చేపట్టాల్సిన విధులు నిర్వర్తించేవారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఫ్యామిలీ ఫిజీషియన్ కన్సల్టెంట్ కార్యక్రమంలో విధులు నిర్వర్తించడానికి చిత్తూరు మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అనిల్‌కుమార్‌కు అర్హత వుండటంతో ఈ మేరకు రిలీవ్ చేయాలని మున్సిపల్ హెల్త్ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల మేరకు కమీషనర్ డాక్టర్ జె.అరుణ మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ విధుల నుండి డాక్టర్ అనిల్‌కుమార్‌ను రిలీవ్ చేశారు. ఇక్కడి నుండి డైరెక్టర్ ఆఫ్ హెల్త్‌కు వెళ్ళిన డాక్టర్ అనిల్‌కుమార్ మళ్ళీ డైరెక్టర్ ఆఫ్ హెల్త్ నుండి ఫారిన్ సర్వీసు కింద చిత్తూరు మున్సిపల్ హెల్త్ ఆఫీసర్‌గా నియమించుకొని ఉత్తర్వులు తీసుకువచ్చారు. గత నెల 29వ తేదీన చిత్తూరు మున్సిపల్ హెల్త్ ఆఫీసర్‌గా డాక్టర్ అనిల్‌కుమార్‌ను నియమిస్తూ డైరెక్టర్ ఆఫ్ హెల్త్ జారీ చేసిన ఉత్తర్వులను కమీషనర్ అందుబాటులో లేకపోవడంతో ఈ నెల 5వ తేదీన కమీషనర్‌ను కలిసి డాక్టర్ అనిల్‌కుమార్ తన నియామక ఉత్తర్వులను అందించారు. అప్పటి నుండి ఇప్పటి వరకు మున్సిపల్ హెల్త్ ఆఫీసర్‌గా డాక్టర్ అనిల్‌కమార్‌ను చేర్చుకొన్నట్లు ఆమె ఉత్తర్వులు జారీ చేయకపోవడంతో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అనిల్‌కుమార్ కార్యాలయంలోని తన హెల్త్ విభాగంలో కూర్చొని గోళ్ళు గిల్లుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇటీవల వర్షాలు అధికంగా కురవడంతో చిత్తూరు నగర పరిధిలో పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణ మొత్తం హెల్త్ ఆఫీసర్ ఆధ్వర్యంలోనే నిర్వహించాల్సి వుంది. అయితే నియామక ఉత్తర్వులు కమీషనర్‌కు అందించినా ఆమె హెల్త్ ఆఫీసర్‌గా చేర్చుకొన్నట్లు ఉత్తర్వులు ఇవ్వకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడింది.



పెండ్లిమండపం పొన్నాలమ్మ దర్శనం

### కన్నుల పండువగా
# ఏడు గంగమ్మల జాతర

శ్రీకాళహస్తి, డిసెంబర్ 14 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో చలికాలం నిర్వహించే ఏడు గంగమ్మల జాతర రెండేళ్ళ తరువాత భక్తుల భాగస్వామ్యంతో కన్నుల పండువగా బుధవారం నిర్వహించారు. ఏడుగంగమ్మల దర్శనంతో పట్టణంలోనూ, చుట్టుపక్కల గ్రామాల్లో భక్తి భావం విల్లివిరిసింది. ఏడు దిక్కులను చల్లంగా కాపాడండి అక్కచెల్లెల్లారఅంటూ భక్తులు మొక్కుకున్నారు. రెండేళ్ళ తరువాత నిర్వహించిన ఏడుగంగమ్మల జాతరకు జనం సునామీలా కదలివచ్చారు. ఒకు కాదు ఏడు మంది అక్కా చెల్లెలు. పసుపు కుంకుమను నిలిపే పొన్నాలమ్మ, అభయమిచ్చే ముత్యాలమ్మ, అందరూబాగుండాలని ఆశీర్వదించే కావమ్మ, కరుణ చూపే అంకమ్మ, పీడ పిశాచులను వదిలించే నల్ల గంగమ్మ, సుమంగళిని నిలిపే అంకాళమ్మ, సంతాన ప్రాప్తి కల్గించే భువనేశ్వరిదేవిలుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు.

**అలంకారాలతో ఆకట్టుకున్న గంగమ్మలు**

శ్రీకాళహస్తిలో నిర్వహించే ఏడు గంగమ్మల జాతరలో నిర్వాహకులు సప్పరాల ఏర్పాటు, స్థావరాల ముస్తాబులో పోటీలు పడటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో ఈ ఏడాది కూడా నిర్వాహకులు తమిళనాడు, ఇతర ప్రాంతాల నుంచి కళాకారులను రప్పించారు. రెండేళ్ళ తరువాత అంగరంగ వైభవంగా నిర్వహించిన జాతరలో ఏడుగురు అమ్మవార్లను రక రకాలుగా ముస్తాబు చేసారు. పెండ్లిమండపం పొన్నాలమ్మకు శ్రీహైమావతి దేవీ అలంకారం నిర్వహించి ఏక వీర శక్తి ప్రభను రూపొందించారు. బేరివారి మండపం వద్ద ముత్యాలమ్మకు శ్రీ వీరలక్ష్మీ అలంకారం నిర్వహించారు. కూరగాయలతో పాటు, పుష్పప్రభ అలంకారం జరిపారు. జయరామారావు వీధి కావమ్మదేవిని బాల త్రిపుర సుందరి దేవి అలంకారం జరిపారు. మయూర వాహనం ఏర్పాటు చేసారు. సన్నిధివీధి అంకాళమ్మదేవికు శ్రీ రేణుకాదేవి అలంకారం నిర్వహించారు. వెండి సింహ ఆదిపరాశక్తి దేవి వాహనాన్ని ఏర్పాటు చేసారు. బ్రాహ్మణవీధి నల్లగతతంగమ్మను శ్రీదేవి ఆదిపరాశక్తి మూర్తుల అలంకారం నిర్వహించారు. స్వర్ణఛత్ర ప్రభను ఏర్పాటు చేసారు. గాంధీవీధి అంకాళమ్మదేవికి శివశక్తి, అష్టభుజకుసుమ ఈశ్వరిదేవి అలంకారం జరిపారు. కొత్తపేట శ్రీభువనేశ్వరిదేవికి ఉంజల్‌సేవలో కనకదుర్గాంబిక అలంకారం జరిపి తారాలోకం చంద్రప్రభ వాహనాన్ని ఏర్పాటు చేసారు.

**సంప్రదాయబద్దంగా పూజలు: గ్రామోత్సవం**

పట్టణంలోని ముత్యాలమ్మగుడివీధిలోని తెట్టురాయికి సమీపంలోని ఏడుగంగమ్మలు నిలిచేస్థలంలో ఏడు ప్రాంతాల్లో గంగమ్మలను ఆచారం ప్రకారం నిల్పారు. ఏగుగంగమ్మల ఆలయంలో మూలవిరాట్టుకు ప్రత్యేక అలంకారాల్ని నిర్వహించారు. గుమ్మడికాయల్ని బలిదానం చేశారు. బంకమట్టిని రజకులు ముద్దలు చేసి పసుపుతో కలిపి అమ్మవారి రూపాలుగా తయారుచేసి గంగమ్మల కమిటీ నిర్వాహకులకు అందజేశారు.

## ఘనంగా నిమజ్జనం



శ్రీకాళహస్తి, డిసెంబర్ 14 ప్రభాతవార్త

చల్లంగా చూడు గంగమ్మ తల్లీ.. అంటూ బుధవారం వేకువజామున ఏడు గంగమ్మల జాతరను వైభవంగా నిర్వహించారు. బుధవారం రాత్రి ఆయా ప్రాంతాల్లోని ఏడు గంగమ్మల వద్ద కుంభం వేశారు. అర్ధరాత్రి దాటిన తరువాత పెండ్లిమండపం వద్ద నుంచి ఏడుగంగమ్మలను నిమజ్జనానికి ప్రారంభించారు. ముందు పెండ్లిమండపం గంగమ్మ బయలుదేరగా, వెనుక గాలిగోపురం, పూసలవీధి, బాపన వీధి, గాంధీవీధి గంగమ్మల నిమజ్జనానికి సాగాయి. కొత్తపేట గంగమ్మను గాంధీవీధి నుంచి ముత్యాలమ్మగుడి వద ్దకు చేర్చారు. అక్కడ రజకులు ముత్యాలమ్మ మూలవిరాట్టుకు పూజలు నిర్వహించారు. అలాగే పసుపు ముద్దల ఉత్సవ మూర్తుల స్థితులను మార్చి ముసుగులు ధరింపజేసి తిరిగి వాటి స్థావరాలకు చేర్పించారు. స్థానిక సంద్రాయం మేరకు సేకరించిన పసుపు ముద్దలను ముత్యాలమ్మగుడిలోని మూలవిరాట్టు వద్దగల ఏడు కుండీల్లో పెట్టారు. గతంలో లా కాకుండా ఈ ఏడాది సమయ పాలనను పాటించారు. ఉదయం 7గంటలకు ఏడు అమ్మవారి స్థావరాల వద్దచేర్చాగా సాయంత్రం ఏడు గంటల నుంచి నిమజ్జన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.

**ముత్యాలమ్మగుడిలో నిమజ్జనం**

పట్టణంలోని ముత్యాలమ్మగుడిలో జాతర సందర్భంగా ఏడుగంగమ్మలను నిమజ్జనం చేశారు. జాతరకు అదేవిధంగా నిమజ్జనానికి ఎలాంటి వివాదాలు, విభేదాలు తలెత్తకుండా తగిన చర్యలు పోలీసులు చేపట్టారు. అర్బన్ సిఐ అంజూయాదవ్ వారి సిబ్బంది బందోబస్తు ఏర్పాటు చేసారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందుజాగ్రత్త చర్యలు తీసుకున్నారు.

## రాష్ట్రానికి ఇదేం ఖర్మ

గుడిపాల, డిసెంబర్ 14 ప్రభాతవార్త:

వైకాపా ప్రభుత్వంతో రాష్ట్రానికి ఖర్మ పట్టిందని మండల తెలుగుదేశం అధ్యక్షుడు సుబ్రమణ్యంనాయుడు ధ్వజమెత్తారు. రామాపురం పంచాయతీలో బుధవారం మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల దేశం అధ్యక్షుడు సుబ్రమణ్యంనాయుడు మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరిగాయని, తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అమలు చేసిన పలు పథకాలు ప్రస్తుతం ప్రజలకు అందుబాటులో లేకుండా పోయిందని ఆరోపించారు. అధికారంలోకి వస్తే లక్ష ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గత మూడున్నర సంవత్సరాలుగా ఉపాధ్యాయ నియామకాల కోసం డిఎస్సీని సైతం నిర్వహించలేదని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు మాట్లాడుతూ సిమెంటు, స్టీల్ ధర ఆకాశం అంటిందని, ఇసుక ధర తగ్గించి సామాన్యులకు అందుబాటులో వుండేలా చేయడమే నాయకత్వం లక్షణమన్నారు. కార్యక్రమంలో వసంతాపురం ఎంపిటిసి విజయలక్ష్మీ, పార్టీ ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్, నాయకులు కిట్టు, శంకర్, హేమాద్రినాయుడు, విక్టోరియా, బాబు, సర్పంచ్ అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి రెండు పంచాయతీల్లో భూముల రీ-సర్వే

పాలసముద్రం, డిసెంబర్ 14 ప్రభాతవార్త:

పాలసముద్రం మండలంలో గురువారం నుండి రెండు పంచాయతీల్లో భూముల రీ-సర్వే కార్యక్రమును చేపట్టనున్నట్లు నగిరి సర్వే డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ ప్రసాద్‌రావు వెల్లడించారు. భూముల రీ-సర్వేపై బుధవారం ఆయన తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బాబుతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని సింహారాజపురం, రామకృష్ణాపురం పంచాయతీల పరిధిలోని భూముల సర్వే గురువారం నుండి చేపట్టడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని వివరించారు. సింహారాజపురం పంచాయతీ పరిధిలో 516 ఎకరాల భూములు వున్నాయని, వీటి సర్వే కోసం ఇద్దరిద్దరు వీఆర్‌ఓలు, సర్వేయర్లను రెండు బృందాలుగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే రామకృష్ణాపురం పంచాయతీ పరిధిలో 1,100 ఎకరాల భూములు సర్వే చేయాల్సి వుండటంతో ఇక్కడనాలుగు బృందాలను ఏర్పాటు చేశామన్నారు. సమావేశంలో వీఆర్‌ఓలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

## లక్ష్యం మేరకు ఇళ్ళ నిర్మాణాలు పూర్తి - కమిషనర్ డాక్టర్ జె.అరుణ

చిత్తూరు, డిసెంబర్ 14 ప్రభాతవార్త:

నిర్దేశించిన మేరకు చిత్తూరు నగర పరిధిలో ఇళ్ళ నిర్మాణాలను చేపట్టి పూర్తి చేయాలని మున్సిపల్ కమీషనర్ డాక్టర్ జె.అరుణ హౌసింగ్ అధికారులు, వార్డు అమినిటీ కార్యదర్శులను ఆదేశించారు. కమిషనర్ డాక్టర్ జె.అరుణ తేనెబండ జగనన్న హౌసింగ్ కాలనీల్లో బుధవారం జరుగుతున్న ఇళ్ళ నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీలో జరుగుతున్న ఇళ్ళ నిర్మాణాల పురోగతిపై కమీషనర్ వార్డుల వారీగా సిబ్బందితో సమీక్షించారు. ( కార్యక్రమంలో హౌసింగ్ ఎఇ శ్రీధర్, మెప్మా సిఎంఎం గోపి, వార్డు అమినిటీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## అట్టడుగు నుంచి పార్టీని నిలబట్టాలి పరిశీలకులు వెంకటాచలపతి

సదుం,డిసెంబరు 14 ప్రభాతవార్త

రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి అమలు చేస్తున్న పథకాల వల్ల ప్రతి కుటుంబం లబ్ది చెందుతోందని ఈవిషయాలను తెలియజేస్తూ వైకాపా పార్టీని అట్టడుగుస్థాయి నుంచి నిలబెట్టాలని ఇందుకు ప్రతి వైకాపా కార్యకర్త,నాయకులు కృషి చేయాలని పుంగనూరు నియోజక వర్గ పరిశీలకులు,మదనపల్లె మునిసిపాలిటీ వైస్ చైర్మెన్ జింకా వెంకటాచలపతి అన్నారు. బుధవారం సదుంలో జరిగిన వైకాపా పార్టీ సర్వసభ్యసమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు. ఆయన మాట్లాడుతూ పార్టీ పటిష్టం చేయడానికి కావలసిన కార్యాచరణ, విధి విధానాలు వంటి వాటి గురించి చర్చించారు. వైకాపా ప్రభుత్వం రాష్ట్రంలో అందిస్తున్న బడుగు బలహీన వర్గాలకు అందజేస్తున్న సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు తెలియజేసేలా వైకాపా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎల్లప్ప, జడ్పీటీసీ సోమశేఖరరెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు ధనంజయరెడ్డి, అమరావతి, సోమల మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు శివారెడ్డి, సింగిల్ విండో ఉపాధ్యక్షుడు రమేష్‌రెడ్డి, మండల కోఆప్షన్ మెంబరుఇమ్రాన్, మాజీ ఎంపీపీ వెంకటస్వామి, మంత్రి పిఎ మురళీకృష్ణారెడ్డి, వాటర్‌షెడ్ అధ్యక్షులు రమేష్‌రెడ్డి, జీవీ రమణ, రెడ్డెప్పరెడ్డి,సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వార్డు సభ్యులు మాజీ సర్పంచులు,వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హత్యాయత్నానికి పాల్పడిన ముగ్గురికి రిమాండ్

చౌడేపల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త

వ్యక్తిపై దాడిచేసి హత్యాయత్నానికి పాల్పడిన ముగ్గురిని రిమాండ్‌కు తరలించినట్లు పుంగనూరు రూరల్ సిఐ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ఆయన కథనం మేరకు...మండలంలోని ఎ.కొత్తకోటకు చెందిన వెంకటేష్, అతని భార్య నీలిమలు ఈనెల 11న ఎ.కొత్తకోట వద్ద టూవీలర్‌పై వెళుతున్నారు. పుంగనూరు తూర్పు మొగసాల యేసు, పెద్దపంజాణి మండలం రాయలపేట తోటి నాగరాజ అలియాస్ రాజ, పులిచర్ల మండలం చల్లావారిపల్లి మైనార్ మునిరాజు అలియాస్ మని అలియాస్ మునీశ్వర్లు భార్యాభర్తలను అడ్డగించి వెంకటేష్‌ను చంపాలనే ఉద్దేశ్యంతో కిడ్నాప్ చేసి రక్తగాయాలు చేసారు. వెంకటేష్ వారినుంచి చాకచక్యంగా తప్పించుకొని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసాడు. సిఐ మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో కేసు నమోదు చేసిన ఎస్ఐ రవికుమార్‌లు దర్యాప్తు ప్రారంభించారు. ఇందులో భాగంగా ఈనెల 12న నిందితులు ముగ్గురు మండల పరిధిలోని ఎ.కొత్తకోట క్రాస్‌వద్ద వుండగా వారిని అరెస్టు చేసి బుధవారం పుంగనూరు కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి రిమాండ్‌కు ఆదేశించినట్లు సిఐ వివరించారు. కేసు నమోదు చేసిన రెండురోజుల్లోనే చేధించిన ఎస్ఐ రవికుమార్, పలువురు కానిస్టేబుళ్ళను ఆయన అభినందించారు.

## గుండిశెట్టిపల్లి చెరువుకు మొరువ ప్రవాహం

శాంతిపురం, డిసెంబర్ 14 ప్రభాతవార్త

మండలంలోని గుండిశెట్టిపల్లి చెరువుకు పాతికేళ్ల అనంతరం మరువ ప్రవహించడంతో గ్రామస్తులు, రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బుధవారం చెరువు వద్దపూజలు జరిపారు. ఈనెల 18న ఆదివారం తెప్పోత్సవం నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

## న్యాయశాఖలో ఉద్యోగాల కోసం రంగంలో బ్రోకర్లు

– అభ్యర్థుల తల్లిదండ్రులు అప్రమత్తంగా వుండాలని ఎస్పీ హెచ్చరిక

చిత్తూరు, డిసెంబర్ 14 ప్రభాతవార్త:

న్యాయ శాఖలో ఉద్యోగులు ఇప్పిస్తామని కొంతమంది బ్రోకర్లు రంగంలోకి దిగి అభ్యర్థులు, వారి తల్లిదండ్రులను ప్రలోభ పెడుతున్నారని ఎస్పీ రిశాంత్‌రెడ్డి హెచ్చరించారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల పరిధిలోని న్యాయ స్థానంలోని ఉద్యోగాలకు డిసెంబర్ నెల 21వ తేదీ నుండి మూడు కేంద్రాల్లో రోజుకు మూడు దఫాలుగా ఆన్‌లైన్‌లో రాత పరీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. ఈ క్రమంలో న్యాయశాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి కొంతమంది అభ్యర్థులు, వారి తల్లిదండ్రుల నుండి భారీగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు హైకోర్టు దృష్టికి వెళ్ళిందన్నారు. ఎవరైనా ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి డబ్బులు వసూలు చేస్తే పోలీస్ వాట్సాప్ నెంబర్ 9440900005ను సమాచారం అందించాలన్నారు.

## విజయ డెయిరీని అమూల్‌కు ధారదత్తం చేయడం అన్యాయం

చిత్తూరు, డిసెంబర్ 14 ప్రభాతవార్త:

చిత్తూరు విజయ సహకార పాల డెయిరీని ఆమూల్ సంస్థకు ధారదాత్తం చేయడం అన్యాయమని సిపిఐ నాయకులు జనార్ధన్, నాగరాజులు ధ్వజమెత్తారు. ఈ విషయంపై జిల్లా పాడి రైతులతో కలిసి దశల వారీగా ఉద్యమం చేపడుతామని వారు హెచ్చరించారు. చిత్తూరులో బుధవారం వారు మాట్లాడుతూ ఒక లీటరు పాలపై 4 రూపాయలు సబ్సిడీ చెల్లిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 350 కోట్ల విలువైన విజయ సహకార డెయిరీ ఆస్తులను కేవలం 99 కోట్ల రూపాయలకే గుజరాత్ ఆమూత్ డెయిరీకి అప్పగించడం దారుణమన్నారు. విజయ సహకార పాల డెయిరీని రైతుల భాగస్వామ్యంతో ప్రారంభించడానికి జిల్లా పాడి రైతులతో కలిసి దశల వారీగా ఉద్యమానికి శ్రీకారం చుడతామని వారు పేర్కొన్నారు.

## హుండీ దొంగతనం

పాలసముద్రం, డిసెంబర్ 14 ప్రభాతవార్త:

మండలంలోని బొమ్మరాజపురం సమీపంలోని గురునాథేశ్వరస్వామి ఆలయంలో బుధవారం మధ్యాహ్నం హుండీని దొంగలు దొంగలించారు. ఆలయంలోని సిసి కెమెరాల ద్వారా హుండీ దొంగలను గుర్తించిన ప్రజలు పచ్చికాపలం దాసరి కాలనీకి చెందిన మొగిలీశ్వర, గుర్రమ్మ దంపతులను పట్టుకొని స్థానిక ఎస్ఐ సురేష్‌కు అప్పగించారు. ఈ మేరకు దేవాలయంకు చేరుకొన్న పోలీసులు హుండీలో వున్న 2,125 రూపాయలను నిందితుల నుండి తీసి దేవస్థానం సిబ్బందికి అప్పగించారు. ఈ మేరకు హుండీ దొంగతనం చేసిన ఇద్దరిపై ఎస్ఐ సురేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తెలుగుయువత అధ్యక్షుడు ధీరజ్‌చే అన్నదానం

కుప్పం, డిసెంబర్ 14 ప్రభాతవార్త

వి.కోట మండల తెలుగుయువత అధ్యక్షుడు ధీరజ్ బుధవారం కుప్పంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తన నానమ్మ సుభద్రమ్మ 80వ జన్మదినం సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద సుమారు 500మంది పేదలకు మొబైల్ అన్న క్యాంటీన్ ద్వారా అన్నదానం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎఎంసి ఛైర్మన్ సత్యేంద్రశేఖర్, ఇతర నేతలు పాల్గొన్నారు.

## విస్తృతంగా ఉపాధి పనులు

పాలసముద్రం, డిసెంబర్ 14 ప్రభాతవార్త:

మండల పరిధిలో ఉపాధి పనులను విస్తృతంగా చేపట్టడానికి ప్రణాళికలు రచించి అమలు చేయాలని డ్వామా ఎపిడి డాక్టర్ సుబ్రమణ్యం ఆదేశించారు. ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం డ్వామా ఎపిడి సుబ్రమణ్యం ఉపాధి సిబ్బందితో సమావేశం నిర్వహించి స్మశానాలు శుభ్రపరచడం, చెరువు కాలువలు శుభ్రపరచడం వంటి పనులను గుర్తించి సత్వరం చేపట్టి కూలీలకు ఉపాధి కల్పించాలన్నారు. మండల పరిధిలో మామిడి పంట సమృద్ధిగా వుండటంతో రైతులకు అల్లనేరేడు, డ్రాగాన్ ఫ్రూట్స్ తదితర పంటలపై అవగాహన కల్పించి వారితో సాగు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఉపాధి పనులకు ఎక్కువ మంది కూలీలు హాజరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎపిఓ బాలను ఎపిడి సుబ్రమణ్యం ఆదేశించారు. ఈ సమావేశంలో జూనియర్ ఇంజనీర్ అనూష, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు రూపకల్పన

గుడిపాల, డిసెంబర్ 14 ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని ఎంపిపి ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. గ్రామ ప్రణాళికల రూపకల్పనపై బుధవారం ఎంపిడిఓ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎంపిపి ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాలను సమగ్రంగా అభివృద్ధి చేయడానికి అవసరమైన ప్రణాళికలను గుర్తించి అధికారులు సిద్ధం చేసుకోవాలన్నారు. ఈ క్రమంలో మంచినీరు, మురికికాలువలు, విద్యుత్ సరఫరా, స్మశాన వాటికల అభివృద్ధి తదితరాలపై ప్రాధాన్యత ఇచ్చి ప్రణాళికల్లో పొందుపరచాలన్నారు. ఈ సమావేశంలోఎంపిడిఓ ఉపేంద్ర, ఎంఇఓ రామనాయక్, సర్పంచ్ రజనీకాంత్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## నిష్పక్షపాతంగా సామాజిక తనిఖీ నిర్వహించాలి

భాకరాపేట,డిసెంబరు14ప్రభాతవార్త



జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా చేసిన పనులను నిష్పక్షపాతంగా సామాజిక తనిఖీ నిర్వహించాలని ఎంపీపీ యుగంధర్‌రెడ్డి అన్నారు. చిన్నగొట్టిగల్లు మండలంలో 2020-21,2021-22 ఆర్థిక సంవత్సరాలలో జరిగిన పనులకు సామాజికతనిఖీనిర్వహణకుబృందంతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగాఆయనమాట్లాడుతూ 2020-1వ సంవత్సరంలో 1022 పనులకు రూ.6కోట్ల,62లక్షలు, 2021-22వ ఆర్థిక సంవత్సరానికి గాను 1121 పనులకు రూ.8కోట్ల88లక్షలు వ్యయం చేసినట్లు చెప్పారుఎంపీడీఓ దేవేంద్రబాబు, ఎస్ఆర్పి ప్రకాష్, సీపీఓలు మృత్యుంజయరావు, రెడ్డెమ్మ, ఏపీఎం కుమారస్వామి, పీఆర్ ఏఈ బాలాజీ,రాజాజీ తదితరులు పాల్గొన్నారు.

## కరాటేలో విద్యార్థి ప్రతిభ



రొంపిచెర్ల,డిసెంబరు14ప్రబాతవార్త

ఇటీవల తిరుపతిలో నిర్వహించిన కరాటేపోటీలలో రొంపిచెర్ల ఆకాష్ పాఠశాలకు చెందిన విద్యార్థి పునీత్‌కుమార్ విశేష ప్రతిభ చూపినట్లు ప్రిన్సిపాల్ వందనారెడ్డి తెలిపారు. బుధవారం ఆ విద్యార్థిని పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు అబినందించారు. పాఠశాలలో 3వ తరగతి చదువుతున్న పునీత్ జిల్లాస్థాయిలో అండర్-8 విభాగంలో పోటీ పడి ప్రథమ బహుమతి సాధించాడు. అభినందన కార్యక్రమంలో కరాటే మాస్టర్ సురేష్ పాల్గొన్నారు.

## పేకాటస్థావరంపై దాడులు.. 12 మంది అరెస్టు

సోమల,డిసెంబరు14ప్రబాతవార్త

మండల పరిదిలో పేకాట ఆడుతున్న వారిపై దాడి చేసి 12మందిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ లక్ష్మీకాంత్‌తెలిపారు.వారికి వచ్చిన సమాచారం మేరకు బుధవారం గంగిరెడ్డపల్లె వద్ద పేకాట ఆడుతున్నట్లు తెలిసింది. వెంటనేసిబ్బందితో కలిసి దాడి చేయగా 12 మంది పట్టుబడ్డారు. వారి వద్ద నుంచి రూ.5620లు నగదు స్వాధీనం చేసుకున్నట్లు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన చెప్పారు.



## ఆర్థిక సాయం అందజేత

సోమల,డిసెంబరు14ప్రబాతవార్త

మండల పరిధిలో ఒక వ్యక్తికి వైఎస్సార్ బీమా పథకం కింద తక్షణసాయం అందించినట్లు కందూరు సర్పంచి మసూద్‌బాషా తెలిపారు. సోమల మండలం కందూరు పంచాయతీకి చెందిన రెడ్డిశేఖర్ ఈనెల 8నగుండెపోటుతో మృతి చెందాడు. ఈవిషయం అధికారులకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ద్వారా తెలియడంతో అధికారులు బీమా కింద మంజూరైన రూ.10వేలను సర్పంచి బుధవారం వారికుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో కార్యదర్శి జైశకంర్, వెల్ఫేర్ అసిస్టెంట్ మౌక్తికతదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాలు దాటిన అభిమానం.. తమిళనాడులో ఫ్లెక్సీలు

కుప్పం, డిసెంబర్ 14 ప్రభాతవార్త



కుప్పం రెస్కో ఛైర్మన్ జిఎస్ సెంధిల్‌కుమార్‌పై ఆయన అభిమానులకు ఉన్న అభిమానం రాష్ట్రాలు దాటింది. ఈనెల 17న జన్మదిన వేడుకలు జరుపుకోనున్న రెస్కో ఛైర్మన్ సెంధిల్‌కుమార్ పేరిట తమిళనాడు రాష్ట్రం జిల్లా కేంద్రమైన తిరుపత్తూరులోని బస్టాండులో అక్కడి తమిళ అభిమానులు సుమారు 100 అడుగుల ఫ్లెక్సీని వేశారు. తమనాయకుడిజన్మదినసందర్భంగాతాముఅభిమానంతోఈ భారీ ఫ్లెక్సీని ఏర్పాటుచేసినట్లు అభిమానులు పేర్కొన్నారు.ఏదిఏమైనారెస్కో ఛైర్మన్ సెంధిల్‌కుమార్ తన వద్దకు వచ్చి సాయం కోరినవారికి లేదనకుండా తనవంతు సాయం అందిస్తూ పొరుగు రాష్ట్రంలో సైతం అభిమానులను సంపాదించుకోవడం విశేషం.

## తుఫాను బాధితులకు నిత్యావసరాలు.. నగదు అందజేత

శాంతిపురం, డిసెంబర్ 14 ప్రభాతవార్త



మండలంలోని అబకలదొడ్డి పంచాయతీ జంగాలపల్లిలో తుఫాను పునరావాస కేంద్రంలో తలదాచుకుంటున్న 59మందికి నిత్యావసర సరుకులను బుధవారం చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ పంపిణీ చేశారు. అలాగే 32వేల ప్రభుత్వ ఆర్థికసాయాన్ని అందించారు. కార్యక్రమంలో జడ్పీటిసి శ్రీనివాసులు, ఎంపిపి వసుంధర కోదండరెడ్డి, సర్పంచ్ చిన్నప్ప, మండల కన్వీనర్ దండపాణి, పట్టాభి, భాస్కర్, మురుగేష్, తహశీల్దార్ లోకేశ్వరరావు, ఎంపిడిఓ హేమమాలిని, ఆర్ఐ మధు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## ఘనంగా ఇంధన పొదుపు, భద్రత వారోత్సవాలు

ఓజిలి, డిసెంబర్ 14 ప్రభాతవార్త



ఇంధనాన్ని పొదుపుగా వాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎంపిడిఓ రజనీకాంత్ తెలిపారు. బుధవారం ఓజిలిలోని స్త్రీశక్తి భవనంలో జాతీయ ఇంధన పొదుపు దినోత్సవం నిర్వహించారు. ఇంధన పొదుపు, భద్రత వారోత్సవాలను హెచ్‌పి గ్యాస్ నిర్వాహకులు ముమ్మడి సుబ్బారావు యాదవ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంధనం పొదుపుగా వాడుకోవడం వల్ల రాబోయే తరానికి ఉపయోగకరమని చెప్పారు. ఇంధనాన్ని పొదుపు చేయమని చెప్పడానికి డిసెంబర్ 14న జాతీయ ఇంధన పొదుపు దినోత్సవంగా గుర్తించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రజనీయాంత్, హెచ్‌పీ గ్యాస్ నిర్వాహకులు ముమ్మడి సుబ్బారావు యాదవ్, ఇన్‌ఛార్జ్ ఇఓపిఆర్‌డి ఎస్‌కె సిరాజ్, ఏపిఎం, అధికారులు, మహిళలు పాల్గొన్నారు

## ఆకట్టుకున్న మండలస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్

ఓజిలి, డిసెంబర్ 14 ప్రభాతవార్త



ఓజిలిలోని జడ్పీ హైస్కూలులో బుధవారం నిర్వహించిన మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది. ఈ ఎగ్జిబిషన్‌లో ఏడు ఉన్నత పాఠశాలలు, నాలుగు ప్రాథమికోన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు అనేక అంశాలపై ప్రాజెక్టులను తయారు చేసి ప్రదర్శించారు. ఈ ప్రదర్శనను మండల విద్యాశాఖ అధికారి శైలజ పరిశీలించారు. ఈ ప్రాజెక్టులను తిలకించడానికి మండలంలోని స్కూళ్ల నుంచి విద్యార్థులు, ఉపాధ్యాయులు తరలివచ్చారు. అనంతరం ఎంఇఓ శైలజ మాట్లాడుతూ 55 ప్రాజెక్టులు ప్రదర్శించగా, ఐదు ప్రాజెక్టులను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపిక చేసిన వాటిలో ఓజిలి జడ్పీ హైస్కూలు, కురుగొండ జడ్పీ హైస్కూల్, చిల్లమానుచేను జడ్పీ హైస్కూల్, చిల్లమానుచేను గురుకుల పాఠశాల, ఆరిమేనిపాడు జడ్పీ హైస్కూల్ ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికుల సేవలు అభినందనీయం

– న్యాయవాదుల సంఘం కార్యదర్శి కోటేశ్వరరావు



వెంకటగిరి, డిసెంబరు 14, ప్రభాతవార్త:

పారిశుధ్య కార్మికులు ప్రజలకు చేస్తున్న సేవలు ఎనలేనివని న్యాయవాదుల సంఘం కార్యదర్శి లక్కమనేని కోటేశ్వరరావు తెలిపారు. ఏఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా జాన్ ఎన్నికైన సందర్భంగా మున్సిపల్ సిబ్బంది ఆయనను ఘనంగా సత్కరించారు. జాన్ ఏఐటీయుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నిక కావడం హర్షనీయమన్నారు. కరోనా సమయంలో పారిశుధ్య కార్మికులు ప్రాణాలను పణంగా పెట్టి పనులు చేశారని తెలిపారు. కార్మికుల సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నారి శేఖర్, కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## దొరవారిసత్రంలో విజ్ఞాన ప్రదర్శన



దొరవారిసత్రం, డిసెంబర్ 14 ప్రభాతవార్త

దొరవారిసత్రం మండలం ఏకొల్లులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విజ్ఞాన ప్రదర్శన ఎంపిడిఓ శింగయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమం రెండురోజుల పాటు మండలంలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ విజ్ఞాన ప్రదర్శనకు 9 ఉన్నత పాఠశాలలు, ఐదు ప్రాథమికోన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ విజ్ఞాన ప్రదర్శనకు కన్వీనర్‌గా ఏకొల్లు ప్రధానోపాధ్యాయులు ముత్తుస్వామిని ఎంపిక చేశారు. సైన్స్ ఫేర్ సందర్శనకు వివిధ పాఠశాలల నుంచి సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొని తిలకించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ దారా మస్తానయ్య తదితరులు పాల్గొన్నారు.

## సూళ్లూరుపేట వాసవీ క్లబ్‌కు అవార్డులు

సూళ్లూరుపేట, డిసెంబర్ 14 ప్రభాతవార్త

సూళ్లూరుపేట శ్రీవాసవి క్లబ్‌కు చెందిన జిల్లా గవర్నర్, సూళ్లూరుపేట క్లబ్ ప్రెసిడెంట్‌లకు వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన క్లాసిక్ గార్డెన్స్ సంతోషం ఐకాన్‌లో ఉత్తమ అవార్డులను అందజేశారు. వాసవీ క్లబ్ డిస్ట్రిక్ట్ వి205ఏ గవర్నర్‌గా ఉన్న సూళ్లూరుపేట వాసి బండారు శబరీష్ గుప్తాకు ఉత్తమ గవర్నర్‌గా అవార్డు అందుకున్నారు. అలాగే సూళ్లూరుపేట వాసవీ క్లబ్ ప్రెసిడెంట్‌గా పనిచేస్తున్న వివి సాయిరామ్ ఉత్తమ అధ్యక్షునిగా అవార్డు కైవసం చేసుకున్నారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేటకు చెందిన శ్రీవాసవీ క్లబ్ వారికి అవార్డులు రావడం పట్ల స్థానికంగా శబరీష్ గుప్తాను, వివి సాయిరామ్‌ను పలువురు అభినందించారు.

## విద్యార్థుల్లో సృజనాత్మకతకు వైజ్ఞాన ప్రదర్శనలు

సూళ్లూరుపేట, డిసెంబర్ 14 ప్రభాతవార్త

విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు అవసరమని ఎంఇఓ ఆంజనేయశెట్టి అన్నారు. బుధవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సూళ్లూరుపేట మండల పరిధిలోని పాఠశాలలకు సంబంధించిన విద్య వైజ్ఞానిక ప్రదర్శన ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శనలో రూపొందించి మంచి పరిణితి సాధించారని ఆయన తెలిపారు. విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిషన్‌లో భాగంగా రూపొందించిన నమూనాలను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. రెండురోజుల పాటు ఈ ప్రదర్శన జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం.వెంకటేశ్వర్లు, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సిలికా మైన్లపై ప్రజాభిప్రాయ సేకరణ

కోట, డిసెంబర్ 14 ప్రభాతవార్త



కోట మండలం సిద్దవరం గ్రామంలో బుధవారం సిలికా మైనింగ్‌పై ప్రజాభిప్రాయ సేకరణను అధికారులు చేపట్టారు. సర్వేనంబర్ 38లో 10 హెక్టార్లలో సిలికా మైనింగ్ లీజుపై అధికారులు విధివిధానాలు వివరించారు. పిఆర్‌ఓ శ్రీనివాసరావు సిలికా మైనింగ్‌పై సుదీర్ఘంగా వివరించారు. అనంతరం ఎపి కాలుష్య నియంత్రణ మండలి ఈఈ రాజశేఖర్ పర్యావరణంపై సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పద్మావతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రతి నెలా వెయ్యి రూపాయలు అందజేస్తాం

కోట, డిసెంబర్ 14 ప్రభాతవార్త

కోట మండలం గూడలి పంచాయతీ ప్రకాశం కాలనీలో నివాసం ఉంటున్న కటికాల నారాయణ అనే వ్యక్తి గత కొన్నేళ్ల నుంచి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. శ్రీ షిరిడీ అక్షయ సేవాసమితి నిర్వాహకులు అల్లం రమణయ్య ఆ మేరకు వెయ్యి రూపాయలు అందజేశారు. ప్రతి నెలా వెయ్యి రూపాయలను ఆ కుటుంబానికి అందజేస్తామని అల్లం రమణయ్య పేర్కొన్నారు. నెల్లూరులోని ఓ దాత సహకారంతో ఈ నగదును అందజేస్తామని అల్లం రమణయ్య చెప్పారు. దీంతో బాధిత కుటుంబ సభ్యులు అల్లం రమణయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎంఎల్‌సీ అభ్యర్థి శ్యాంప్రసాద్‌రెడ్డిని గెలిపించుకుందాం

కోట, డిసెంబర్ 14 ప్రభాతవార్త

తూర్పు రాయలసీమ వైసీపీ ఎంఎల్‌సీ అభ్యర్థి పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని కోట మండలం అల్లంపాడు ఉపసర్పంచ్ దేవరాల రాంబాబు పిలుపునిచ్చారు. బుధవారం వంజివాక, ఉత్తమనెల్లూరు, దెయ్యాలదిబ్బ, పుచ్చలపల్లి గ్రామాల్లో రాంబాబు ఆధ్వర్యంలో శ్యాంప్రసాద్‌రెడ్డి గెలుపుకోసం విస్తృతంగా ప్రచారం చేశారు. శ్యాంప్రసాద్‌రెడ్డి మన ప్రాంతానికి చెందిన వ్యక్తి కావడంతో ఆయన్ను గెలిపించుకుంటే ఈ ప్రాంతంలో అనేక పరిశ్రమలు వస్తాయని, నిరుద్యోగ సమస్య తీరుతుందని చెప్పారు. ఆయన వెంట శ్రీనివాసులు, వెంకటసుబ్బయ్య తదితరులు ఉన్నారు.

## గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుకు కృషి

తడ, డిసెంబర్ 14 ప్రభాతవార్త

మాండోస్ తుపాను ప్రభావం తర్వాత అన్ని పంచాయతీలలో పారిశుధ్యం మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన తడ మండల పరిషత్ కార్యాలయంలో మండల, గ్రామస్థాయి అధికారుల సమావేశంలో పాల్గొన్నారు. తుపాను వల్ల పల్లెల్లో మళ్లీ సాధారణ పరిస్థితులు నెలకొల్పాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. తుపాను వల్ల జరిగిన నష్టాల గురించి ఆయన ఆరా తీశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లతో ప్రత్యేకంగా మాట్లాడారు. డిఎల్‌పిఓ వెంకటరమణ, ఇఓపిఆర్‌డి విజయకుమార్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఇ భవాని తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను ఆదుకోవాలి – మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం

పెళ్లకూరు, డిసెంబర్ 14 ప్రభాతవార్త

మాండోస్ తుపాను ప్రభావంతో దెబ్బతిన్న పంటలను సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్, ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం బుధవారం పరిశీలించారు. పెళ్లకూరు మండలం కానూరు గ్రామంలోని పంట పొలాల్లోకి వెళ్లి వరి, మిరప పంటలను పరిశీలించారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నాగేంద్రప్రసాద్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, ప్రసాద్, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముట్టెంబాక గ్రామాన్ని పరిశీలించిన మాజీ మంత్రి

వాకాడు, డిసెంబర్ 14, ప్రభాతవార్త

వాకాడు మండలం ముట్టెంబాక గ్రామాన్ని బుధవారం మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పాశం. సునీల్ కుమార్ పరిశీలించారు. మాండూస్ తుఫాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు వరద నీరు రావడంతో సుమారు 500 ఎకరాలలో వేసిన పైర్లు పోయాయని దుగ్గవరం గ్రామస్తులు సోమిరెడ్డికి తెలిపారు. ముంపుకు గురైన ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. తాను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని సోమిరెడ్డి రైతులతో అన్నారు. ఆయన వెంట వాకాడు, కోట, చిట్టమూరు మండలాల నాయకులు ఉన్నారు.

## పారిశుద్ధ్యం పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి



వాకాడు, డిసెంబర్ 14, ప్రభాతవార్త

అంటువ్యాధులు ప్రబలకుండా గ్రామీణ ప్రాంతాలలో పారిశుధ్య పనులపై దృష్టి సారించి, అంటువ్యాధులు వ్యాప్తి చెందకుండా చూడాలని జిల్లా పంచాయితీ అధికారి రాజశేఖర్ రెడ్డి పంచాయితీ కార్యదర్శులకు ఆదేశించారు. బుధవారం వాకాడు మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించి, పంచాయితీ కార్యదర్శులకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో డిపిఓ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాండూస్ తుఫాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు గ్రామాలలో లోతట్టు ప్రదేశాలలో వర్షపు నీరు నిల్వ ఉండడం వలన దోమలువిపరీతం గాపెరిగే అవకాశం ఉన్నాయి.మురికి కాలువలో చెత్తా చెదారం ఉండడంతో అంటువ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకుని వ్యాధులు నివారించాలన్నారు. ఆయన వెంట డిఎల్‌పిఓ రమణ, ఎంపిడిఓ గోపినాథ్, ఈఈఓపిఆర్డి ఉమామహేశ్వర రావు, సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

ఓజిలి, డిసెంబర్ 14 ప్రభాతవార్త



మాండోస్ తుపాను కారణంగా గ్రామాల్లో పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉందని, పారిశుధ్యం మెరుగుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిపిఓ రాజశేఖర్‌రెడ్డి సిబ్బందికి సూచించారు. ఓజిలి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులతో పారిశుధ్యంపై సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని సైడు కాలువల్లో పూడిక తీయించి, అందులో బ్లీచింగ్ చల్లించాలన్నారు. గ్రామాల్లో ఫాగింగ్ యంత్రాల ద్వారా ఫాగించి చేయించి దోమల నివారణకు కృషి చేయాలని సూచించారు.గూడూరు డిఎల్‌పిఓ వెంకటరమణ, ఎంపిడిఓ రజనీకాంత్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఇ సుమన్, ఈఓపిఆర్‌డి సిరాజ్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను ఆదుకోవాలి – మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం

పెళ్లకూరు, డిసెంబర్ 14 ప్రభాతవార్త



మాండోస్ తుపాను ప్రభావంతో దెబ్బతిన్న పంటలను సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్, ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం బుధవారం పరిశీలించారు. పెళ్లకూరు మండలం కానూరు గ్రామంలోని పంట పొలాల్లోకి వెళ్లి వరి, మిరప పంటలను పరిశీలించారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నాగేంద్రప్రసాద్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, ప్రసాద్, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీజ్‌చేసిన వాహనాల వేలంతో 5.22లక్షల ఆదాయం.

పెద్దపంజాణి డిసెంబర్ 14 ప్రభాతవార్త :

పెద్దపంజాణి మండల పరిధిలో సెబ్ నేరాలు,ఇతర వివిధ నేరాలకు సంబంధించిన కేసులలో ఇదివరకు పోలీసులు సీజ్ చేసిన వాహనాలను బుధవారం ఎస్సై స్వర్ణతేజ ఆధ్వర్యంలో బహిరంగవేలం నిర్వహించారు.ఈ వాహనాల ద్వారా 18% జిఎస్టీతో కలిపి సుమారు 5.22 లక్షల ఆధాయం లభించిందిన్నారు. ద్విచక్రవాహనాలు15,ఆటో1,కారు1,స్కార్ఫియో1 వాహనాలను బహిరంగవేలం నిర్వహిచినట్లు ఆమె తెలిపారు.అదేవిధంగా ఎస్సై స్వర్ణతేజ తన సిబ్బందితో కలసి బుధవారం మండలంలోని గముకొండపాల్యం అటవీ ప్రాంతంలో నాటుసారా స్థావరాలపై దాడులు నిర్వహించారు.అటవీ ప్రాంతంలో నాటుసారా తయారీ కోసం అక్రమంగా నిల్వవుంచిన సుమారు 250లీటర్ల బెల్లం ఊటలు గుర్తించి ధ్వంసం చేసారు

## 11 మంది పేకాట రాయుళ్ళు అరెస్ట్

-1.25 లక్షల నగదు, కారు, రెండు మోటారు సైకిళ్ళు స్వాధీనం

తవణంపల్లె, డిసెంబర్ 14 ప్రభాతవార్త:



మండలంలోని దిగువమాఘం గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్న 11 మందిని బుధవారం తెల్లవారుజామున అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 1.25 లక్షల నగదు, ఒక కారు, రెండు మోటారు సైకిళ్ళను స్వాధీనం చేసుకున్నట్లు చిత్తూరు డీఎస్పీ శ్రీనివాసమూర్తి, రూరల్ సీఐ శ్రీనివాసులురెడ్డిలు తెలిపారు. వివరాలను డీఎస్పీ, సీఐలు స్థానిక ఎస్సై ప్రసాద్‌తో కలసి విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. మండలంలోని దిగువమాఘం గ్రామ సమీపంలోని శ్రీపతినాయుడు అనే వ్యక్తికి చెందిన చెరకుతోటలో వున్న గుడిసెలో 10 మంది జూదం ఆడుతుండగా బుధవారం తెల్లవారుజామున ఎస్సై ప్రసాద్ తమ సిబ్బందితో కలసి దాడిచేసి జూదరులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వీరి వద్ద నుండి 1.25 లక్షల రూపాయల నగదు, ఒక కారు, రెండు మోటారు సైకిళ్ళను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వారిని అరెస్ట్ చేసి రిమాండుకు తరలించినట్లు డీఎస్పీ, సీఐలు తెలిపారు.

# తిరుపతి డివిజన్

## జాతర సంబరాల్లో పారిశుధ్యం భేష్



శ్రీకాళహస్తి, డిసెంబర్ 14 ప్రభాతవార్త

పట్టణంలో ఏడు గంగమ్మల జాతర సందర భంగా పారిశుధ్యం సమస్య తలెత్తకుండా మున్సిపల్ కమిషనర్ బి.బాలాజీనాయక్ పారిశుధ్య కార్మికులను ఆదేశించారు. బుధవారం జాతర సందర్భంగా ప్రత్యేకంగా పారిశుధ్యంను పర్యవేక్షించారు. ఏడు గంగమ్మల వద్ద దర్శనం చేసుకొని ఎక్కడికక్కడ పారిశుధ్యంను వెంటనే చేపట్టుటకు ఆదేశించారు. జాతర సందర్భంగా కేవలం పట్టణ ప్రజలేకాకుండా చుట్టు ప్రక్కల గ్రామస్తులుకూడా అధిక సంఖ్యలో గంగమ్మను దర్శించుకొనేందుకు పట్టణానికి విచ్చేస్తారని, పారిశుధ్యంపై ఎక్కడా రాజీ పడే ప్రసక్తేలేదని కమిషనర్ మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. పారిశుధ్యంపై ఎక్కడ సిబ్బంది అలసత్వం వహించినా చర్యలు తీసుకుంటామని చెప్పడంతో ప్రతి సప్పరం వద్ద మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో కార్మికులతో మేస్త్రీలు ఎప్పటికప్పుడు పారిశుధ్యంను పర వ్యవేక్షించారు. ప్రతిసప్పరం వద్ద తడిచెత్తను, పొడిచెత్తను వేర్వేరు చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యంకలగకుండా చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు పారిశుధ్య నిర్వహణపై భక్తులు హర్షం వ్యక్తం చేశారు. జాతర సందర్భంగా మున్సిపల్ సిబ్బంది ముందస్తు చర్యలు తీసుకోవడంతో పట్టణ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగలేదు. ఉదయం 4గంటల నుండే పారిశుధ్య కార్మికులు పారిశుధ్య పనులను చేపట్టారు. అమ్మవార్లను దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు పారిశుధ్య కార్మికులు జాతర సందర్భంగా విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారిశుధ్య పనులను నిర్వహించారు.

## పంచాయతీ, పోలీసు సమన్వయంతో పనిచేయండి.

ఆటో స్టాండ్‌కు అవసరమైన స్థలాన్ని చూపండి., రూరల్ ఎంపిపి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

చంద్రగిరి, డిసెంబర్ 14 ప్రభాతవార్త:



పంచాయతీ సర్పంచ్, అధికారులు, పోలీసులు సమన్వయంతో వ్యవహరించి టవర్‌క్లాక్ వద్ద ఆక్రమణలను తొలగించాలని తిరుపతి రూరల్ ఎంపిపి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అన్నారు. ఆటో డ్రైవర్లు బుధవారం ఆయనకు ఆటో స్టాండ్ కొరకు స్థలం చూపాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ క్రమంలో టవర్‌క్లాక్ వద్ద ఒక్కొక్కరు రెండు తోపుడు బండ్లు, రెండు రెండేసి ఆక్రమణలతో అద్దెలు వసూళ్ళు చేస్తున్నట్లు ఆయనకు వివరించారు. దాదాపు 250 మంది ఆటోలు నడుపుకుంటూ జీనం సాగిస్తున్నట్లు తెలిపారు. బస్ షెల్టర్ నిర్మాణంతో తమ స్టాండ్ స్థలం విస్తరణలో పోయినట్లు తెలిపారు. ఆక్రమణలను తొలగించి తమకు స్థలం కేటాయించాలని కోరారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందిస్తూ పంచాయతీ సర్పంచ్ ముద్దికుప్పం రూపరామమూర్తి, ఈఓ మమహేశ్వరయ్య, ఎస్ఐ వంశీధర్‌కు స్పష్టంగా ఆదేశాలిచ్చారు. సిఐ ఓబులేష్ సెలవులో వున్నందున ఒకటి రెండు రోజుల్లో ఆక్రమణలను తొలగింపు ప్రక్రియ చేపడతామని ఆయనకు వివరించారు.

## స్వర్ణముఖీనదిలో వరద ప్రవాహానికి అడ్డుతొలగించండి.

ఆప్ నియోజకవర్గ కన్వీనర్ విరూపాక్షి నవీన్‌కుమార్ రెడ్డి

చంద్రగిరి, డిసెంబర్ 14 ప్రభాతవార్త:



స్వర్ణముఖీనదీలో వరద ప్రవాహానికి అడ్డుగా వున్న చెత్తను తొలగించి వరదనీరు ప్రవహించేందుకు చర్యలు తీసుకోవాలని ఆప్ నియోజకవర్గ కన్వీనర్ విరూపాక్షి నవీన్‌కుమార్ రెడ్డి కోరారు. చంద్రగిరి– శ్రీనివాస మంగాపురం మధ్యన స్వర్ణముఖీనదిపై ఐదు స్పాన్‌లతో వంతెన నిర్మించినట్లు తెలిపారు. ఒక్కొక్క స్పాన్‌ను 50 అడుగుల గ్యాప్‌తో నిర్మించినట్లు తెలిపారు. 250 అడుగుల పొడవున్న వంతెనను రక్షించుకోవడం మనందరి బాధ్యత అన్నారు. వరదనీటి ప్రవాహం కేవలం ఒక్క స్పాన్ క్రింద ప్రవహించడం ద్వారా కట్ట కోతకు గురికావడం, రోడ్డు తెగిపోవడం జరుగుతున్నట్లు తెలిపారు. దీంతో ప్రజాధనం వృధా అవుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. 5 స్పాన్‌ల క్రింద నీరు ప్రవహించే విధంగా చేయగలిగితే వరదనీరు భూగర్భ జలాల పెంపొదగలవన్నారు. స్వర్ణముఖీనదిలో పైభాగాన చెక్ డ్యామ్‌లు నిర్మించచగలిగితే వరదనీటి వేగాన్ని నియంత్రించవచ్చన్నారు. ఇకనైనా అధికారులు వరద ప్రవాహంపై పరిశీలన గావించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## బైజూస్ ట్యాబ్ ఇన్‌స్టాలేషన్‌పై శిక్షణ

ఎంఈఓ శ్రీవరం లలితకుమారి

చంద్రగిరి, డిసెంబర్ 14 ప్రభాతవార్త:



బైజూస్‌కు సంబంధించిన ట్యాబ్‌ల ఇన్‌స్టాలేషన్‌పై బుధవారం శిక్షణా కార్యక్ర మం నిర్వహించి నట్లు ఎంఈఓ శ్రీవరం లలిత కుమారి తెలిపారు. ప్రభు త్వం విద్యార్థులకు ట్యాబ్‌లు అందించనున్న నేప థ్యంలో ముందుగా ఉపాధ్యాయులకు, సిఆర్‌పిలకు వాటిపై అవసరమైన శిక్షణను ఎంఈఓ కార్యాలయం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు ఎంఈఓ ద్వారా తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

**-నేడు సైన్స్ మేళా:** స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం సైన్స్ మేళా నిర్వహించనున్నట్లు ఎంఈఓ శ్రీవరం లలితకుమారి తెలిపారు. ఉదయం 10 గంటలకు ఈ మేళా ప్రారంభమవుతుందనీ, అందరూ హాజరై సైన్స్ మేళాను విజయవంతం చేయాలని కోరారు.

## తిరుపతి సిఐటియు నూతన కమిటీ



తిరుపతి ప్రెస్‌క్లబ్, డిసెంబర్ 14 ప్రభాతవార్త:

ఈనెల 11,12 తేదీలలో సిఐటియు తిరుపతి జిల్లా మహాస భలు ఘనంగా నిర్వహించా మని, ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నామని సిఐటియు నాయకుడు కందారపు మురళి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. కమిటీలో జిల్లా అధ్యక్షు డిగా జి.బాలసుబ్రహ్మ ణ్యం, ప్రధాన కార్యదర్శిగా కందారపు మురళి, కోశాధికారిగా ప్రసాదరావు, ఉపాధ్యక్షులుగా నెల్లూరు యాదగిరి, వి.నాగరాజు, ఎ.పుల్లయ్య, ఎస్.వాణిశ్రీ, జి.వెంకటేష్, రమేష్, జి.నాగవెంకటేష్, కె.రామకృష్ణ, కార్యదర్శులుగా ఆర్.లక్ష్మి, పద్మలీల, ఎస్.ముకుంద, ఆర్.వెంకటేష్, కె.వేణుగోపాల్, రఘు, ఇస్.కుమార్, పి.గురవయ్యలతో కలిపి 19 మందితో ఆఫీస్ బేరర్స్, మరో 30 మందితో కలిపి మొత్తం 49 మందితో కూడిన కార్యవర్గం ఏర్పాటయిందని మురళి వివరించారు.

## ఘనంగా రాజగోపుర కలశ స్థాపన, నూతన జీవ ధ్వజస్థంభ స్థాపన పూజలు





కాణిపాకం, డిసెంబర్ 14 ప్రభాతవార్త: ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకం శ్రీవరసిద్ది వినాయక స్వామివారి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీశ్రీదేవి భూదేవి సయిత వరదరాజస్వామి ఆలయంలో ఈనెల 15న జరుగనున్న రాజగోపుర కలశ స్థాపన, నూతన జీవ ధ్వజస్థంభ స్థాపన, సంప్రోక్షణ పూజలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈనెల 15న ఆలయంలో రాజగోపుర కలశ స్థాపన, నూతన జీవ ధ్వజస్థంభ స్థాపన, సంప్రోక్షణ కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. ఈమేరకు బుధవారం ఈపూజలు ఆలయ అర్చకులు, రుత్వికులు ప్రారంభించారు. ఈమేరకు ఉదయం అనుజ్ఞ, గోపూజ, గంగపూజ, విశ్వక్సే నారాధన, వాసుదేవ పుణ్యాహవాచనం, రక్షా బంధనము, అచార్యాది రుత్విక్వరణం, కర్మాంగ స్నపనము, స్వామి, అమ్మవారి ఉత్సవమూర్తులకు ప్రత్యేక అభిషేకములు, నివేదన, తీర్థ ప్రసాద వినియోగం కార్యక్రమాలను వేదపండితుల మంత్రోచ్చారణ నడుమ శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, సూపరెండెంటత్ కోదండపాణి, ఆలయ ప్రధాన అర్చకులు పరవస్తు శ్రీనివాస భట్టాచార్య, ఆలయ మాజీ ఛైర్మన్ ఎం.జగన్నాథరెడ్డి, ఉభయదారులు, రుత్వికులు, వేదపండితులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ విలువైనది పొదుపుగా వాడుకుందాం..ఎంఎల్‌ఏ

శ్రీకాళహస్తి, డిసెంబర్ 14 ప్రభాతవార్త



విద్యుత్ ఎంతో విలువైనదని పొదుపుగా వాడుకుని విద్యుత్ ఆదా చేయాలని ఎంఎల్‌ఏ బియ్యపుమధుసూధన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈనెల 14వ తేదీ వరకు 20వ తేదీ వరకు జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలలో భాగంగా స్థానిక ఎంఎల్‌ఏ కార్యాలయంలో తిరుపతిరూరల్ ఈఈ వాసురెడ్డి ఆధ్వర్యంలో గోడపత్రికలను ఆవిష్కరించారు. విద్యుత్ పొదుపు చేయడం వల్ల కలిగే లాభాలపై ప్రజల్లో అవగాహన చైతన్యం కలిగించడంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు నేటి 14వతేదీ నుంచి డిసెంబర్ 20 వరకు వివిధ కార్యక్రమాలు రూపొందించడం జరిగిందని ఈఈ తెలిపారు. ర్యాలీలు చేయడం ద్వారా విద్యుత్ ఆదా చేసే విధంగా గ్రామస్థాయి నుంచి పట్టణ స్థాయి వరకుప్రజలను చైతన్య పరిచే కార్యక్రమాలు రూపొందించబడ్డాయన్నారు. బొగ్గు ఉత్పత్తులు కూడా తగ్గిపోతున్నాయని థర్మల్ విద్యుత్ ద్వారా కాలుష్యం పెరుగుతుందని కాబట్టి విద్యుత్ వినియోగం జాగ్రత్తగా చేయాలని భావితరాలకు మంచి ఆరోగ్యం కాలుష్య రమిత సమాజం కోసం అందరు కృషిచేయాలన్నారు. డిఈఈసతీష్‌బాబు, ఎఈఈలుకృష్ణయ్య, కుమార్‌బాబు, రాజేష్ పాల్గొన్నారు.

## పంటనష్టాలపై శరవేగంగా అధికారులు సర్వే

తొట్టంబేడు, డిసెంబర్ 14 ప్రభాతవార్త



మాండోస్ తుఫాను ప్రభావం వల్ల కురిసిన భారీ వర్షాల కారణంగా మండలంలో సుమారు 1100 ఎకరాల్లో పైగా పంటనష్టం జరిగిందని అంచనా వేస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి సురేంద్రరెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం మండలంలోని పూడి, ఇలగనూరు, పెద్దకనపర్తి, చిన్నకనపర్తి, మామిడిగుంట, పొయ్య, చిన్నసింగమాల గ్రామాల్లో పర్యటించి దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఈసందర్భంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ మండలంలో ఈనెల 14 నుంచి 21వ తేదీ వరకు ప్రతి గ్రామంలో పర్యటించి పంటనష్టాన్ని అంచనావేస్తామని, అనంతరం 22 నుంచి 27వ తేదీ వరకు సంబందిత రైతు భరోసా కేంద్రాల్లో పంటనష్టం కోల్పోయిన వారి వివరాలను ఉంచుతామన్నారు. పంట నష్టపోయిన రైతులు సంబంధిత రైతు భరోసా కేంద్రం సిబ్బంది వద్ద పాస్‌పుస్తకం, ఆధార్‌కార్డు, బ్యాంకు పాసుపుస్తకం జెరాక్స్‌కాఫీలు ఇచ్చి నమోదు చేసుకోవాలన్నారు. వ్యవసాయాధికారితో పాటు రైతు భరోసా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

## హానికరమైన మసాలపప్పు విక్రయించినందుకు జైలు

శ్రీకాళహస్తి, డిసెంబర్ 14 ప్రభాతవార్త

హానికరమైన మసాలపప్పు వినియోగదారులకు విక్రయించినందుకు జెన్నీ అనే వ్యక్తికి ఆరు నెలలు జైలుశిక్ష, రూ.10వేలు జరిమానా విధిస్తూ శ్రీకాళహస్తి ఒకటో అదనపు జిల్లా జడ్జి నరేంద్రరెడ్డి బుధవారం తీర్పు వెలువరించారు. తిరుపతి ఫుడ్ సేఫ్టీ అధికారి జగదీష్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీకాళహస్తి మండలం టిఎంవి కండ్రిగకు చెందిన జెన్నీ అనే వ్యాపారి ఓస్వీటు స్టాల్ నిర్వహించేవాడని ఈదుకాణంపై 2018లో తిరుపతి ఫుడ్ ఇన్‌స్పెక్టర్ జగదీష్ ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈదుకాణంలో హానికరమైన పప్పు విక్రయిస్తున్నట్లు గుర్తించారు. ఈఘటనపై జగదీష్ కేసు నమోదు చేశారు. ఈకేసుపై శ్రీకాళహస్తి న్యాయస్థానంలో విచారణ జరిగింది. ప్రభుత్వం తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ జయశేఖర్ వాదించారు. నేరం రుజువు కావడంతో దుకాణదారుడు జెన్నీకి జైలుశిక్షతో పాటు జరిమానా విధించారు.

## భక్తులకు అంబలి వితరణ

శ్రీకాళహస్తి, డిసెంబర్ 14 ప్రభాతవార్త





రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఏడుగంగమ్మల జాతర నిర్వహించడం ఆనవాయితీ. ఈనేపథ్యంలో బుధవారం స్థానిక పెండ్లిమండపం వద్ద వెలసిన పొన్నాలమ్మ అమ్మవారి వద్ద దర్శించుకునే భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలస్వామిస్వర్ణమూర్తి, సెన్నీరుకుప్పంశేఖర్, మొగరాలగణేష్‌ల ఆధ్వర్యంలో అంబలి పంపిణీచేశారు. అనంతరం గాంధీవీధిలో వెలిసన కావమ్మకు కమిటీ సభ్యుడు కోళ్ళూరుహరనాథ్‌నాయుడు తండ్రి దివంగత కోళ్ళూరు నారయ్యనాయుడు జ్ఞాపకార్థం అంబలి పంపిణీ కార్యక్రమాన్ని ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ అంజూరుతారకశ్రీనివాసులు ఆధ్వర్యంలో భక్తులకు అంబలి పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో గాంధీవీధి గంగమ్మ కమిటీ సభ్యులు మధు, జలకం కిషోర్, రంగారావు, కిరణ్, ప్రకాష్, నరసింహులు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## వేమాపురం అండర్ బ్రిడ్జి సమస్యను పరిష్కరించండి

వడమాలపేట, డిసెంబరు 14 ప్రభాతవార్త:

మండలంలోని వేమాపురం రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వర్షపు నీరు నిల్వ ఉండడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈ సమస్యను పరిష్కరించడానికి అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని నగరి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గాలి భానుప్రకాష్ విజ్ఞప్తి చేశారు. వర్షం వస్తే వేమాపురం బ్రిడ్జి కింద వర్షపునీరు నిలిచి రాకపోకలకు ఆటంకం కలుగుతుండడంతో గ్రామస్థులు సమస్యను భానుప్రకాష్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వేమాపురం గ్రామస్థులు మాట్లాడుతూ వర్షం వస్తే బ్రిడ్జి కింద నీళ్లు నిలిచిపోతాయని వాటిని తొలగించడంలో రైల్వేశాఖ నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత శుక్రవారం నుంచి ఈ మార్గంలో రాకపోకలు నిలిచిపోయినా పట్టించుకున్న వారు లేదని వాపోయారు. అండర్ బ్రిడ్జి కారణంగా 3 కి.మీ దూరం ఉన్న వడమాలపేటకు 10 కి.మీ తిరిగి రావాల్సి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. నీరు నిలిచి ఉండడం వల్ల ఈ మార్గంలో వాహనాల రాకపోకలకు గత ఐదు రోజులుగా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు కూడా ఇబ్బందులు పడుతున్నారని ఫిర్యాదు చేశారు. రైల్వే అధికారులు ఎక్కువ హార్స్ పవర్ మోటార్లు ఉపయోగించి ప్రతి రోజు నీటిని తోడించాలని కోరారు. సమస్యను అర్థం చేసుకున్న భానుప్రకాష్ ఎంపీడీవోకు, రైల్వే అధికారులకు ఫోన్ చేసి మాట్లాడారు. సమస్యను పరిష్కరించి ప్రజల ఇబ్బందులు తీర్చాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ధనంజయలునాయుడు, రవిరెడ్డి, హేమావతి, నారాయణ, శ్రీనివాసులు, టీఎన్‌టీయూసీ అధ్యక్షుడు మాధవనాయుడు, వేణు, వెంకటేశ్వరరావు, ఉమాపతి, శివ, చైతన్యలు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారంపై విఆర్‌ఓల నిరసన

శ్రీకాళహస్తి, డిసెంబర్ 14 ప్రభాతవార్త



రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారులు సంఘం అధ్యక్షులు భూపతిరాజు, రవీం దర్‌రాజు మరియు ప్రధాన కార్యదర్శి అప్పలనాయుడు ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి మండల తహశీల్దార్ కార్యాల యం వద్ద గ్రామ రెవెన్యూ అధికారులు తమ ప్రధానమైన 12డిమాండ్లపై భోజన విరామసమ యంలో నల్లబ్యాడ్జీలు ధరించి తహశీల్దార్ జరీనాకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఈసి సభ్యులు నారాయణస్వామి, డివిజనల్ అధ్యక్షుడు బాలమురళీకృష్ణ, మండల అధ్యక్షులు మురళీనాయుడు, గ్రామ అధికారులు పాల్గొన్నారు.

## షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన

పుత్తూరు, డిసెంబరు 14 ప్రభాతవార్త :



రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె.రోజా సోదరుడు రామ్‌ప్రసాద్‌రెడ్డి బుధవారం కార్వేటినగరం కూడలిలో నూతనంగా నిర్మించనున్న వాణిజ్య భవన సముదాయానికి శంకుస్థాపన చేశారు. శ్రీ కామాక్షీ సమేత సదాశివేశ్వరస్వామి దేవాలయానికి చెందిన కోనేటి స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించనున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ కొడగంటి రమేష్, మునిసిపల్ ఛైర్మన్ ఎ.హరి, వైస్‌ఛైర్మన్లు జయప్రకాష్, శంకర్ తదితర ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతంకు కృషి చేయాలి

: టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త భీమనేని చిట్టిబాబు

వెదురుకుప్పం, డిసెంబర్ 14 ప్రభాతవార్త :



పార్టీ బలోపేతంకు కార్యకర్తలు, నాయకులు కృషిచేయాలని గంగాధర నెల్లూరు నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ సమన్వయకర్త భీమనేని చిట్టిబాబు పేర్కొన్నారు. మండల కేంద్రంలో బుధవారం పార్టీ కార్యాలయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు, నాయకులు చురుకుగా క్షేత్రస్థాయిలో పనిచేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. నాయకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లోకనాథ రెడ్డి, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు బట్టే చాణిక్య ప్రతాప్, క్లస్టర్ ఇన్‌చార్జీ చంగల్రాయ రెడ్డి, నియోజకవర్గ మీడియా కో ఆర్డినేటర్ కిషన్‌చంద్, రాష్ట్ర ముస్లీం మైనార్టీ మీడియా కోఆర్డినేటర్ పర్వేజ్, చిత్తూరు పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు అరుణ, మండల మహిళా అధ్యక్షురాలు చిట్టెమ్మ, పెనుమూరు మండల పార్టీ అధ్యక్షులు రుద్రయ్యనాయుడు, మహిళా అధ్యక్షులు అనురాధ, పాలసముద్రం మండల పార్టీ ప్రధానకార్యదర్శి శేఖర్ రాజు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు శాంబశివన్, మండల ఐటిడిపి అధ్యక్షులు నాగరాజు, కార్వేటినగరం మండల పార్టీ అధ్యక్షులు చంగల్రాయ యాదవ్, ప్రధానకార్యదర్శి రాజేంద్రర్ రెడ్డి, ఎస్ఆర్.పురం మండల పార్టీ అధ్యక్షులు జయశంకర్ నాయుడు, గంగాధర నెల్లూరుమండల పార్టీ ప్రధాన కార్యదర్శి జ్యోతిశ్వర్ రెడ్డి, నియోజకవర్గం యువత అధ్యక్షులు శ్రీధర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి విజ్ఞాన ప్రదర్శనలు

పుత్తూరురూరల్, డిసెంబరు 14 ప్రభాతవార్త:

పుత్తూరు మండలంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(బాలికలు)లో బుధవారం మండల స్థాయి వైజ్ఞానిక పోటీలు ప్రారంభించినట్లు మండల విద్యాశాఖ అధికారి తిరుమలరాజు తెలియజేశారు. మండలంలోని మొత్తం 11 ఉన్నత పాఠశాల నుంచి 55 ఎగ్జిబిట్లు, ప్రాథమికోన్నత పాఠశాలల 2 నుంచి మొత్తం 4 ఎగ్జిబిట్లు ఈ రోజు, రేపు రెండు రోజులు ప్రదర్శనలో ఉంటుందని తెలియజేశారు. రేపు విద్యార్థుల ఎగ్జిబిట్లను థీమ్స్ లవారీగా జడ్జిమెంట్ చేసి ఇందులో ఐదు టీంలకు సంబంధించి ఒక్కొక్కరిని జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలు పోటీకి పంపనున్నట్లు తెలియజేశారు. కార్యక్రమానికి పుత్తూరు ఉప విద్యాశాఖ అధికారి రఘురామయ్య, ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థుల్లో సైన్స్ పట్ల అభివృద్ధిని పెంపొందించడానికి ఈ వైజ్ఞానిక ప్రదర్శనలు ఉపయోగపడుతుందని తెలియజేశారు. తిరుపతి జిల్లా సమగ్ర శిక్షణ అసిస్టెంట్ ఆల్టర్నేటివ్ స్కూల్స్ సెక్టోరియల్ ఆఫీసర్ కె.డి.సారధి మాట్లాడుతూ భవిష్యత్‌లో బాల శాస్త్రవేత్తలను తయారు చేసే విధంగా పాఠశాల స్థాయి నుంచే వారిలోని విజ్ఞాన అభివృద్ధిని పెంపొందించే విధంగా కృషి చేయాలని అన్నారు. స్థానిక పాఠశాల ఇన్‌చార్జి పుష్ప, రాచపాళెం సైన్స్ టీచర్ శ్రీనివాసులు కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నారు. బుధవారం రిజిస్ట్రేషన్, ప్రారంభోత్సవం, ఎవల్యూటర్స్ నియామకం మొదలగు కార్యక్రమాలను పూర్తి చేసుకుని విద్యార్థులకు ప్రదర్శనం నిమిత్తం ఎగ్జిబిట్‌ను ఉంచనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి తెలియజేశారు.

## తొరూరు చెరువుని పరిశీలించిన ఎంపీడీవో

పుత్తూరురూరల్, డిసెంబరు 14 ప్రభాతవార్త:



పుత్తూరు మండలంలోని తొరూరు గ్రామ పంచాయతీలో తుఫాను కారణంగా తొరూరు చెరువు తూము గేటు లీకేజీతో నీరంతా పంట పొలాల్లోకి పోవడంతో పొలాలు నాశనం అయ్యాయి. సుమారు 5 ఎకరాల నుంచి 15 ఎకరాల వరకు వేరుశనగ, మిరప, జనుము పంటలు నాశనమయ్యాయి. ఈ పంట పొలాలను పుత్తూరు ఎంపీడీవో ఇందిరమ్మ పరిశీలించారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ వసంతమ్మ, పుత్తూరు మండల విస్తరణ అధికారి రవికుమార్, వీఆర్‌వో జైసింహ, ఇరిగేషన్ అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా సైన్స్ దినోత్సవం

కేవీబీ పురం, డిసెంబరు 14 ప్రభాతవార్త:



మండల కేంద్రమైన కేవీబీ పురంలో సైన్సు దినోత్సవం సందర్భంగా బుధవారం సైన్సు ఎగ్జిబిషన్ మేళా ఎంఈవో అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్యక్రమాన్ని స్టేట్ హిస్టరీ అకాడమి డైరెక్టర్ గవర్ల కృష్ణయ్య సైన్సు మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రియేటివ్ జ్ఞానాన్ని పొంది పరిశీలించి పరిశీలన కార్యక్రమాలతో విద్యను అభ్యసించాలని అప్పుడే విద్యార్థి అన్ని సబ్జెక్టుల్లో కూడా అతీతంగా ఉన్నతమైన మార్కులు సాధించాలని పాఠశాలకు విద్యార్థులకు మంచి పేరు ప్రఖ్యాతలు సాధించాలని తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానపాధ్యాయులు వెంకటకృష్ణయ్య ఆధ్వర్యంలో విద్యార్థులుఏర్పాటుచేసినసైన్సు మేళాను మండల ఎంపీపీ రాయదుర్గం మునిలక్ష్మి నందకుమార్ యాదవ్ పాఠశాలలో ప్రధానపాధ్యాయులు, ఉపాధ్యాయులు, నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్ గిరి, ఎంపీటీసీ అయ్యప్ప, ఏపీ మోడల్ స్కూలు చైర్మన్, బీసీ సంఘ అధ్యక్షుడు ఎస్సీ సెల్ అధ్యక్షుడు రవి, పర్వతాల బాలసుబ్రహ్మణ్యం, మండల జాకిర్ హుస్సేన్ సాహెబ్, అగ్రహారం హరిబాబురెడ్డి, పలువురు మండల స్థాయినాయకులు, అధికారులువిద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రదర్శనలను పరిశీలించి హర్షం వ్యక్తం చేశారు.

## పాళెం సైదలికి డాక్టరేట్



తిరుపతి విద్య, డిసెంబర్ 14, ప్రభాతవార్త

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయన శాఖలో తొండనాడు కథలు పరిశీలన అనే అంశంపై పరిశోధనా గ్రంథం సమర్పించినందుకు పాళెం సైదలికి వర్సిటీ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ఈ పిహెచ్‌డి సిద్ధాంత గ్రంథానికి పర్యవేక్షకులుగా ఆచార్య పేట శ్రీనివాసులు రెడ్డి వ్యవహరించారు. పాళెం సైదలి అనేక జాతీయ అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొని పరిశోధనా పత్రాలను సమర్పించారు. అనేక కథలను రాసి రెండు సంపుటాలుగా ప్రచురించారు. ఒక నవలను అనేక కవితలుగా రచించారు.

## ఉమ్మడి చిత్తూరు జిల్లా అండర్ 19 స్కూల్ గేమ్స్ సెలక్షన్స్

తిరుపతి క్రీడ, డిసెంబర్ 14, ప్రభాతవార్త

ఉమ్మడి చిత్తూరు జిల్లా అండర్ 19 స్కూల్ గేమ్స్ సెలక్షన్స్ ఈ నెల 18వ తేది నుంచి నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజింగ్ సెక్రటరీ జయరామయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్వీ ఆర్ట్స్ కాలేజ్ లో బాలాజీ కాలనీ నందు ఈ నెల 18వ తేది ఉదయం 9 గంటలకు హాకీ, 9.30 గంటలకు యోగా, మధ్యాహ్నం 2 గంటలకు బ్యాడ్మింటన్, బాల్ బ్యాడ్మింటన్, హ్యాండ్ బాల్ సెలక్షన్‌లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఎస్వీయూ క్యాంపస్ స్కూల్ నందు త్రో బాల్ 9.30 గంటలకు, టెన్నికోయిట్ మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే టేక్వండో ఉదయం 9.30కి డిఎస్ఎ చిత్తూరు నందు, పూతలపట్టు కాణిపాకం క్రాస్ పోలీస్ స్టేషన్ దగ్గర సైక్లింగ్, ఎస్వీ డిఫెన్స్ అకాడమి అవిలాల వద్ద ఈ నెల 20న ఉదయం 9.30 గంటలకు కబడ్డీ సెలక్షన్స్‌లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సెలక్షన్స్‌కు హాజరగు బాలబాలికలు ప్రస్తుతం ఇంటర్మీడియట్ చదువుతున్న వారు మాత్రమే అర్హులని స్టడీ సర్టిఫికేట్లు, పదవ తరగతి మార్కు లిస్టు, ఆధార్ కార్డు జిరాక్స్ కాఫీలు తీసుకురావాలని తెలిపారు.

## విశ్వంలో ఉచిత మిలిటరీ స్కూల్స్ మోడల్ ఎంట్రన్స్ టెస్ట్

తిరుపతి (విద్య), డిసెంబర్ 14, ప్రభాతవార్త

తిరుపతి స్థానిక వరదరాజ నగర్‌లోని విశ్వం విద్యా సంస్థలలో ఈ నెల 16వ తేది శుక్రవారం ఉదయం 9 గంటలకు ఉచిత రాష్ట్రీయ మిలిటరీ స్కూల్స్ మోడల్ టెస్ట్ నిర్వహించనున్నట్లు విశ్వం పోటీ పరీక్షల సమాచార కేంద్రం అధినేత, కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్. విశ్వనాథ్ రెడ్డి తెలియజేసారు. 6,9వ తరగతి ప్రవేశానికి జాతీయ స్థాయిలో డిసెంబర్ 18వ తేదీన నిర్వహించు ప్రవేశ పరీక్షకు అనుగుణంగా ఈ నమూనా పరీక్ష నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ నమూనా పరీక్ష ద్వారా విద్యార్థులు ప్రధాన పరీక్షకు సంసిద్ధం కావడంతో పాటు సబ్జెక్ట్ పరంగా లోపాలను సరిదిద్దుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ నమూనా పరీక్షకు ఎలాంటి ప్రవేశ రుసుము చెల్లించిన అవసరం లేదన్నారు. నమూనా పరీక్షకు హాజరయే విద్యార్థులు హాల్ టికెట్ (అడ్మిట్ కార్డు) జిరాక్స్ కాఫీని వెంట తీసుకురావాలని పేర్కొన్నారు.

## 18న మెగా మెడికల్ క్యాంపు

శ్రీకాళహస్తి, డిసెంబర్ 14 ప్రభాతవార్త

రాష్ట్రంలో మరెక్కడా ఇప్పటి వరకు నిర్వహించని రీతిలో గ్లోబల్ ఆసుపత్రుల సారధ్యంలో ఈ నెల 18న మెగా మెడికల్ క్యాంపు నిర్వహించనున్నట్లు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి బుధవారం తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి 50వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుటకు ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. ఆయన పుట్టిన సందర్భంగా వారోత్సవాలు నిర్వహించుటకు నిర్ణయించామన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 18 ఆదివారం ఉదయం 9గంటల నుంచి పట్టణ నడిబొడ్డులోని ఆర్‌పిబియస్‌జడ్‌పి ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసామన్నారు. గుండెజబ్బులు, గ్యాస్ట్రో, లివర్ సమస్యలు, నరాల జబ్బులు, మూత్ర సంబంధ సమస్యలు, ఎముకల జబ్బులు, వెన్నుముక వ్యాధులు ఊపిరితిత్తుల సంబంధ వ్యాధులు చెవి, ముక్కు, గొంతు సమస్యలు చిన్న పిల్లల సంబంధిత వ్యాధులు దంత సంబంధ వ్యాధులు వైద్యపరీక్షలు జరపటమే కాకుండా 2డి ఎకో ఇసిజి, పిఎఫ్‌టి, స్కానింగ్, ఆర్‌బియస్ పరీక్షలు నిర్వహించబడుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శాసనసభ్యుడు మధుసూధనరెడ్డి పిలుపు నిచ్చారు.

## ఏడుగంగమ్మలను దర్శించుకున్న అతిథులు



శ్రీకాళహస్తి, డిసెంబర్ 14 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి పట్టణంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఏడుగంగమ్మల అమ్మవారి జాతర ఈ తరం వారికి సంప్రదాయాల స్ఫూర్తిగా నిలిచింది. ఏడుగంగమ్మల ఆలయం నుంచి పసుపుముద్దలను సంబందిత నిర్వాహకులకు అందించి స్థావరాల వద్ద ఉత్సవమూర్తులను అలంకరించి భక్తులకు దర్శనమిచ్చేలా చేశారు. ఈనేపథ్యంలో ఎంఎల్‌ఏ బియ్యపు మధుసూదనరెడ్డి ఆయన తనయ బియ్యపు పవిత్రారెడ్డి, తనయుడు బియ్యపు ఆకర్షరెడ్డిలు ఏడుగంగమ్మల అమ్మవార్లను దర్శించుకుని పూజలు నిర్వహించుకున్నారు. ఆయనకు గంగమ్మ జాతర కమిటీ నిర్వాహకులు అమ్మవార్ల తీర్థప్రసాదాలు అందించారు. ఈసందర్భంగా ఎంఎల్‌ఏ మాట్లాడుతూ ఎంతో భక్తిశ్రద్ధలతో జాతర జరుపుకునేవారమని రెండేళ్ళ తరువాత మళ్ళీ పురాతన కాలంనాటి జాతర సంబరాలు కనబడ్డాయన్నారు. యువకులైన నిర్వాహకులు ఎంతో ఉత్సాహంగా జాతరను నిర్వహించారన్నారు. జాతరలు మన సంప్రదాయాలు సంస్కృతికి నిదర్శనం అన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా శ్రీకాళహస్తిలో ఏడుగంగమ్మల జాతర నిర్వహించడం ఆనవాయితీ అని అన్నారు. కార్తీకమాసంలో జరిగే జాతర సంబరాల్లో వరుణదేవుడు కూడా కరుణించాడని సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం మహిళలకు పసుపుదారాలను పంపిణీచేశారు. ఆయన వెంట శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు శ్రీనివాసులు వైకాపా నాయకులు పగడాల రాజు, పెండ్లిమండపం జాతర కమిటీ నిర్వాహకులు పోలస్వామి స్వర్ణమూర్తి, సెన్నీరుకుప్పంశేఖర్ పలువురు సభ్యులు ఉన్నారు.

# ఏడుగంగలు... నయనానందాలు


హైమావతీదేవి అలంకరణలో పెండ్లిమండపం పొన్నాలమ్మ


బేరివారి మండపం వద్ద వెలసిన ముత్యాలమ్మకు వీరలక్ష్మి అలంకారం


జయరామారావువీధిలో బాలత్రిపుర సుందరిదేవిగా కావమ్మ


సన్నిధివీధిలో వెండిసింహ ఆదిపరాశక్తిగా అంకాళమ్మదేవి దర్శనం


బ్రాహ్మణవీధిలో ఆదిపరాశక్తిగా స్వర్ణచత్రప్రభపై నల్లగంగమ్మ దర్శనం


గాంధీవీధిలో శివశక్తి, అష్టభుజకుసుమ ఈశ్వరీదేవిగా అంకాళమ్మ దర్శనం


కొత్తపేటలో వెలసిన భువనేశ్వరిదేవి చంద్రప్రభ అలంకరణ దర్శనం

శ్రీకాళహస్తి, డిసెంబర్ 14 ప్రభాతవార్త : శ్రీకాళహస్తిలో నిర్వహించిన ఏడుగంగమ్మల జాతన భక్తులకు కనువిందు కలిగించినది. అమ్మవార్లు వివిధ చప్పరాల్లో కొలువుదీరి భక్తులను అనుగ్రహించారు. ముత్యాలమ్మగుడిలో వెలసిన ఏడు గంగమ్మలు నిల్చుస్థలంలో నిర్మించిన ఆలయంలో మూల విరాట్టుకు బుధవారం వేకువ జామున నిర్వహించిన 'మహా అభిషేకం' లో శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొ న్నారు. తొలుత కలశ స్థాపన పూజలు జరిపి తరువాత షోడశాభిషేకాలు నిర్వహించారు. అమ్మవారికి విశేషంగా పూలతోనూ ఆభరణాలతో అలంకారం జరిపారు. ఈ కార్య క్రమాల్లో పోలసామి స్వర్ణమూర్తి, అంజూరు బాల సుబ్రమ ణ్యం, పగడాల రాజు, సెన్నీనరుకుప్పం శేఖర్, మొగరాల గణేష్, గరికపాటి చంద్ర, చెంచయ్య, పెంచులయ్య, బాలగౌడ్, ఏడు గంగమ్మల కమిటిల అధ్యక్షులు వేదపండితులు మోహన్‌శర్మ, అప్పాజీ శర్మ పాల్గొన్నారు.

## ఏడుగంగమ్మల జాతరలో మొక్కులు తీర్చుకున్న భక్తులు


జయరామారావువీధిలో బాలత్రిపుర సుందరిదేవిగా కావమ్మ దర్శించుకున్న ఎమ్మెల్యే, చైర్మన్



శ్రీకాళహస్తి, డిసెంబర్ 14 ప్రభాతవార్త : రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా శ్రీకాళహస్తి పట్టణంలో ఏడుగంగమ్మల జాతర నిర్వహించడం ఆనవాయితీ. రెండేళ్ల పాటు కోవిడ్ నిబంధనలతో అధికారులు కట్టడి చేసినప్పటికి ఈ ఏడాది జనం ఒక్కసారిగా సునామీలా కదలి వచ్చారు. జాతరను సంప్రదాయ బద్ధంగా ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించే జాతరను నిర్వాహకుల పోటీలు పడి చేయడం గమ నించదగ్గ విషయం. ఏడుగంగమ్మల జాతరలో భక్తులు వెయ్యికళ్ళ దుత్తలతో తమ మొక్కులు తీరు ్చ కున్నారు. పలువురు మహిళాభక్తులు, చిన్నారులు వేపాకు ధరించి నెత్తిన దుత్తలు పెట్టుకుని అందులో దీపాలు వెలిగించి గంగమ్మ చుట్టు ప్రదక్షిణలు చేసిన తర్వాత అమ్మవారి ముందు పగులగొట్టడం ఆనవా యితీ. పలువురు గంగమ్మ మాలధారణ ధరించిన భక్తులు కూడా వేయికళ్ల దుత్తలతో మొక్కులు తీర్చు కున్నారు. ఈఏడాది నిర్వాహకులు కొంత సమయపాలనను పాటించారు. దారి వెంబడి అడుగడుగునా ఎవరి స్థోమతను బట్టి వారు మొక్కులు చెల్లించుకున్నారు. గంగమ్మల ముందు కుంభంవేసి, పిండిదీపాలు వెలిగించి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. బుధవారం రాత్రి ఎమ్మెల్యే బియ్యపు మధుసూధనరెడ్డి, చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, పట్టణ ప్రముఖులు పాదయాత్ర చేస్తూ అన్ని గంగమ్మలను దర్శించుకున్నారు. పోలీసులు అర్బన్ సిఐ అంజూయాదవ్, ఎస్ఐ తిమ్మయ్య ముందుజాగ్రత్త చర్యగా ఎటువంటి ఘర్షణలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ట్రాఫిక్‌ను నియ ంత్రించటంలో పోలీసుల పాత్ర అభినందనీయం.

## అన్ రిజర్వడ్ టిక్కెట్‌లను కొనుగోలు చేయడానికి తెలివైన మార్గం

**- రైల్వే స్టేషన్ డైరెక్టర్ సత్యనారాయణ**



తిరుపతినగరం, డిసెంబర్ 14 ప్రభాతవార్త : గ్రాన్ టెక్నాలజీతో పేపర్ వాడకం అవసరం లేకుండా అన్ రిజర్వుడ్ టిక్కెట్లు యుటిఎస్ యాప్ ద్వారా మొబైల్ టికెటింగ్ వస్తరించడం కోసం తిరుపతి రైల్వే స్టేషన్‌లో ప్రత్యేక కౌంటర్లు తెరవబడ్డాయని సత్యనారాయణ తెలిపారు. యుటిఎస్ ద్వారా ప్రయాణీకులు రైల్వే బుకింగ్ కౌంటర్‌లను సందర్శించాల్సి అవసర లేకుండా వారి మొబైల్ ఫోన్‌ల నుండి తమ అన్ రిజర్వ/ సీజన్ టిక్కెట్‌లను సౌకర్యవంతంగా పొందవచ్చున్నారు. అలాగే సాధారణ టిక్కెట్లను బుక్ చేసుకోవడానికి క్యూలో నిలబడాల్సిన అవసరం లేదని, నగదు తీసుకు వెళ్ళాల్సిసిన అవసరం లేదన్నారు. గ్రీన్ టెక్నాలజీ, పేపర్ వాడకం అవసరం లేకుండా అన్ రిజర్వుడ్ టికెట్లు ప్రతి రీఛార్జ్‌పై ఆర్-వాలెట్‌కు 3శాతం జోడించబడుతుందన్నారు. ఆర్-వాలెట్ కాకుండా పైటిఎం (నెట్ బ్యాంకింగ్, క్రెడిట్/ డెబిట్ కార్డులు, ఉచిత ఛార్జ్ మరియు యుపిఐ) ద్వారా కూడా టికెట్లు బుక్ చేసుకోవచ్చునని సత్యనారాయణ వివరించారు.

## ప్రారంభమైన ఇంధన పొదుపు వారోత్సవాలు!

**-అవగాహన ర్యాలీ ప్రారంభించిన విద్యుత్ ఎస్ఇ కృష్ణారెడ్డి**



తిరుపతి ప్రెస్‌క్లబ్, డిసెంబర్ 14 ప్రభాతవార్త: బుధవారం(14వ తేదీ) నుండి 20వ తేదీ వరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ కెఎస్. జవహర్‌రెడ్డి ఆదేశాల మేరకు తిరుపతిలో పొదుపు వారోత్సవాలను విద్యుత్ సూపరిం టెండింగ్ ఇంజనీర్ కృష్ణారెడ్డి పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ఎన్జీఓ ప్రతినిధి ఆర్కాట్ కృష్ణప్రసాద్ సహకారంతో విద్యుత్ పొదుపుకు సంబంధించిన బ్యానర్లు, ప్లకార్డులు, సూచిక బోర్డులతో నగరంలోని ప్రధాన వీధుల్లో భారీ ర్యాలీగా తరలివెళ్లి ప్రజలకు విద్యుత్ పొదుపుపై అవగా హన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఇ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఇంధన పొదుపు అనేది ప్రతి విద్యుత్ వినియోగదారుడు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్జీఓ ప్రతినిధుల సహకారంతో నగరం మొత్తం వారం రోజుల పాటు ప్రజల్లో ఇంధనం పొదుపుపై చైతన్యం తీసుకొస్తామన్నారు. అనంతరం ఎన్జీఓ ప్రతినిధి ఆర్కాట్ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ సమాజ సేవలో భాగంగా నేడు ఇంధన పొదుపుపై విద్యుత్ శాఖ వారికి తమవంతు సహకారం అందించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్జీఓ సభ్యులు రాజు రాయల్, జగన్నాధం, దామోదరం, హేమంత్, సాయి, పొర్లుదండాల ఈశ్వర్, లక్ష్మీ పతి, రామారావు, విద్యుత్ శాఖ ఉద్యోగులు వాసుదేవరెడ్డి, గోపి, వెంకటాద్రి, తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో మునిగి యువకుడు మృతి

చిల్లకూరు డిసెంబర్ 14 ప్రభాతవార్త : మండలంలోని తిమ్మన్నగారిపాళెం గ్రామంలో ఉన్న చెరువులో మునిగి బండి శ్రీనివాసులు (35) అనే యువకుడు మృతి చెందాడు. స్ధానికుల వివరాల మేరకు తిమ్మన్నవారిపాళెం గ్రామానికి చెందిన శ్రీనివాసులు పొలాలలో నీటిని తోలేందుకు మోటర్ చెరువులో ఏర్పాటు చేసి ఉంది. ఈ మోటారు మరమ్మత్తులు చేపట్టేందుకు చెరువులోకి దిగి పనులు చేపడుతుండగా కాళ్లకు విద్యుత్ వైర్లు చుట్టుకొని నీటిలో మునిగి పోయాడు. ఈ విషయాని ్న గూడూరు రూరల్ సిఐదశరదరామారావుకి సమాచారం అందడంతో ఎన్‌డిఆర్ఎఫ్ బృందాల సహాయంతో చెరువులో గాలింపు చర్యలు చేపట్టగా అతి కష్టం మీద మృతదేహాని ్న వెలికి తీశారు. దీంతో ఆకుటుంబంలో గ్రామంలో విషాధచాయాలు అలముకున్నాయి. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలున్నారు.

## రెవెన్యూ మంత్రికి ఘన సన్మానం



రేణిగుంట, డిసెంబరు 14 ప్రభాతవార్త: రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావుకు రేణిగుంట విమానాశ్రయంలో బుధవారం ఘన స్వాగతం లభించింది. జిల్లా పర్యటనలో భాగంగా రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న ఆయనకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ అసోసియేషన్ తిరుపతి జిల్లా ప్రెసిడెంట్ రేణిగుంట తహసీల్దార్ శివప్రసాద్‌స్వామి, జిల్లా కోశాధికారి రూప్‌చంద్, శ్రీకాళహస్తి డివిజన్ కార్యదర్శి ప్రేమకుమార్ తదితరులు ఎదురేగి స్వాగతం పలికారు. అనంతరం ఆయనకు పూల బొకేలు ఇచ్చి శాలువలు కప్పి సత్కరించారు.

## చంద్రబాబును కుప్పంలో ఓడించడం కలే!

**- మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు**



కుప్పంరూరల్, డిసెంబర్ 14 ప్రభాతవార్త : తెదేపా అధినేత చంద్రబాబునాయుడును కుప్పంలో ఓడించడం కలే అని అది ఎవరితరం కాదని మాజీ ఎమ్మెల్సీ, తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి గౌనివారి శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడారు. కుప్పంలో వైకాపా నేతలకు గెలిచే ధైర్యం ఉంటే ఎంపిటిసిలు, మున్సి పాలిటీకి సభ్యులను రాజీనామాలు చేయించి ఇప్పుడు ఎన్నికల్లో నిలిస్తే ఎవరి సతా ్త ఏంటో తెలుస్తుందని సవాల్ విసిరారు. కుప్పంలో గ్రానైట్ క్వారీలను 5-10లక్షల రూపాయలు వసూలు చేసుకుని ఇచ్చి గ్రానైట్ సంపద దోచుకుంటోంది ఎవరో ప్రజలకు తెలుసన్నారు. ఎమ్మెల్సీ భరత్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ చంద్రబాబునాయుడు కళ్యాణదుర్గం వెళ్తారని పేర్కొన్నారని, చంద్రబాబుకు ప్రాణం ఉండేంత వరకు కుప్పంలోనే పోటీ చేస్తారన్నారు. కుప్పం అభివృద్ధిపై వైకాపా నేతలు వాస్తవాలు మాట్లాడాలన్నారు. కుప్పా నికి చంద్రబాబునాయుడు ఏం అభివృద్ధి చేశారో ప్రజలకు తెలుసు న్నారు. రోడ్లు, సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్, పిహెచ్‌సిలు, తాగునీటి ట్యాంకులు, ద్రవిడ వర్సిటీ తదిత రాలు ఏర్పాటు చేశారన్నారు. పాలారు నదిపై 36 చెక్‌డ్యాములు కట్టించారన్నారు. మూడున ్నర ఏళ్లలో ఏం చేశారో ఎమ్మెల్సీ భరత్ సమాధానం చెప్పాలన్నారు. హం ద్రీ-నీవా కాలువలను ఆర్నెల్లలో పూర్తి చేస్తామని సిఎం జగన్‌రెడ్డి సెప్టెంబర్ 23న కుప్పంలో ప్రకటించారని అయితే కాలువల నిర్మాణం పూర్తికి ఏడాది అవుతుందని ఇంజనీర్లు చెబుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో కుప్పంలో చంద్రబాబు అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. నేతలు ప్రేమ్ కుమార్, రాజ్‌కుమార్, సత్యేంద్రశేఖర్, మంజునాథ్, త్రిలోక్, ఎవి రవి, కాణిపాకం వెంకటేష్, రామచంద్ర, రవి, బగ్గిడి వెంకటేష్, సుగుణమ ్మ, నరేష్ పాల్గొన్నారు.

## ఆర్థిక స్వాలంబన దిశగా చేయూత మార్ట్: కలెక్టర్



చంద్రగిరి, డిసెంబర్ 14 ప్రభాతవార్త: మహిళలు ఆర్థికంగా స్వాలంబన సాధించే దిశగా చేయూత మార్ట్ దోహదపడగలదని తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకట రమణారెడ్డి అన్నారు. స్థానిక ఆర్ఎఫ్ రోడ్డులో బుధ వారం జిల్లాలో మొదటి మహిళా చేయూత మార్ట్‌ను (సెర్ప్ వారి) జిల్లా కలెక్టర్‌తో కలసి తిరుపతి రూరల్ ఎంపిపి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా సంఘాల భాగస్వామ్యంతో జిల్లాలో మొదటి మహిళా మార్ట్‌ను చంద్రగిరిలో ప్రారంభించడం అభినందనీ యమన్నారు. నాణ్యతాప్రమాణాలతో కూడిన సరుకులను వినియోగదారులకు అందుబాటులో పెడుతు న్నట్లు తెలిపారు. మహిళలు సామాజిక బాధ్యతతో వినియోగదారుల ఆకాంక్షలకు అనుగుణంగా మార్ట్‌ను నిర్వహిస్తూ అభివృద్ధి పథంలో పయనించాలన్నారు. జిల్లాలోని మహిళా సంఘాలకు ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. మార్ట్ ఏర్పాటులో కీలకంగా పనిచేసిన డిఆర్‌డిఎ విభాగాన్ని అభినందించారు. ఎంపిపి చెవిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో చంద్రగిరి నియోజకవర్గం ప్రత్యేక స్థానాన్ని అందుకునే దిశగా మహిళలు ముందడుగులు వేయాలన్నారు. ధీర్ఘకాలిక ప్రయోజనాలకై చేయూత మార్ట్‌ను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మావిళిరెడ్డిగారి హేమేంద్రకుమార్ రెడ్డి, సర్పంచ్ మద్దికుప్పం రూపరామమూర్తి, ఎంపిటిసిలు బుల్లెట్ చంద్రమౌళిరెడ్డి, అజీజా నుస్రత్ బహార్, రాజులగారి సుజాత, మాదవరెడ్డి, బోస్‌చంద్రారెడ్డి, తహశీల్దార్ శిరీషా, ఎంపిడిఓ రమేష్‌బాబు, ఎంఈఓ శ్రీవరం లలితకుమారి, డిఆర్‌డిఎ ఎపిడి ప్రభావతి, డిపెం వనజాక్షి, క్లస్టర్ సిఓ ఎస్.మాదవి, ఎపిఎం సరిత, ఈఓ మహశ్వరయ్య, నాయకులు అగరాల దేవారెడ్డి, చేగు గోవర్ధన్ గుప్తా, సి.ఎం.కేశవులు (డాక్యుమెంట్ రైటర్ బుజ్జి), సూరి, మహిళా మార్ట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వరధునికి వెండి లక్ష్మీ కాసులహారం బహూకరణ



కాణిపాకం, డిసెంబర్ 14 ప్రభాతవార్త: ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీశ్రీదేవి భూదేవి సయిత వరదరాజస్వామి మూలమూర్తికి ఓ భక్తుడు బుధవారం వెండి లక్ష్మీకాసుల హారంను విరాళంగా అందజేశారు. కాణిపాకం సర్పంచ్ కెఎస్. శాంతిసాగర్‌రెడ్డి సుమారు 40 వేల రూపాయల వ్యయంతో 400 గ్రాముల వెండితో ప్రత్యేకంగా తయారు చేయించిన లక్ష్మీకాసుల హారంను ఆలయానికి విరాళంగా అందజేశారు. ఈలక్ష్మీ కాసుల హారంను శాంతిసాగర్‌రెడ్డి, చంద్రకళ దంపతులు ఆలయ ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డికి అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ సూపరెండెంట్ కోదండపాణి, స్థానిక నాయకులు రవిచంద్రారెడ్డి, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన పోలీసు కుటుంబానికి ఆర్థిక సహాయం



చిత్తూరు, డిసెంబర్ 14 ప్రభాతవార్త: విధి నిర్వహణలో మృతి చెందిన ఏఆర్ కానిస్టేబుల్ రామ్‌మోహన్ భార్య సుకన్యకు బుధవారం ఎస్పీ రిశాంత్‌రెడ్డి పర్సనల్ ఆక్సిడెంట్ ఇన్సురెన్స్ కింద 21.45 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మృతి చెందిన పోలీసు కుటుంబాలకు పోలీసు శాఖ అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు కార్యాలయ ఎఓ దస్తగిరి, పోలీస్ ఆఫీస్ క్లర్క్ పార్థసారధి తదితరులు పాల్గొన్నారు.

## అసోసియేషన్ అధ్యక్షుడు బొప్పరాజుతో ఎంఎల్‌సీ అభ్యర్థి భేటీ



కోట, డిసెంబర్ 14 ప్రభాతవార్త : ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లుతో బుధవారం తాడేపల్లిలో తూర్పు రాయలసీమ పట్టభద్రుల వైసీపీ అభ్యర్థి పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఎంఎల్‌సీ ఎన్నికల్లో సహకరించాలని శ్యాంప్రసాద్‌రెడ్డి కోరారు. ఇందుకు రాయ లసీమ పరిధిలోని రెవెన్యూ ఉద్యోగులతో పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించి జిల్లాల వారీగా సమావేశం ఏర్పాటు చేయించాలని బొప్పరాజు వెంకటేశ్వర్లును శ్యాంప్రసాద్‌రెడ్డి కోరారు. తూర్పు రాయలసీమలోని కొత్తగా ఆరు జిల్లాలకు సంబంధించి చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య, నెల్లూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో అధ్యక్ష, కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా బొప్పరాజు వెంకటేశ్వర్లు చెప్పారు.

## వైకాపా నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలి

**- 'ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి' కార్యక్రమంలో పులివర్తి నాని**




తిరుపతిరూరల్, డిసెంబర్ 14 ప్రభాతవార్త: రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న వైకాపా నిరంకుశ పాలన చరమ గీతం పాడాలని చంద్రగిరి నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి పులివర్తి నాని పిలుపునిచ్చారు. 'ఇదేం ఖర్మ- మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని బుధ వారంతిరుపతిరూరల్ మండలం పాడిపేట, బ్రాహ్మణపట్టు గ్రామ పంచాయతీలలో నిర్వహించారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేఖ విధానాల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఇంటింటికి వెళ్ళి అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వం టిడిపి పాలనకు, ప్రస్తుత వైకాపా పాలన మధ్య వ్యత్యాసాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో పులివర్తి నాని మాట్లాడుతూ వైకాపా పాలనలో నిత్యవసర ధరలుతో పాటు విద్యుత్ ఛార్జీలు, ఇంధన చార్జీలు, బస్ చార్జీలు పెరిగి ప్రజల జీవితాలు దుర్భరంగా మారాయని ఆవేదన వ్యక్తం చేసారు. వైకాపా దుర్మార్గపు, నిరంకుశపాలనకు ప్రజలు బుద్ధి చెప్పేరోజులు దగ్గరే ఉన్నాయన్నారు. తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తీసుకురావటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ తిరుపతిరూరల్ అధ్యక్షుడు ఈశ్వరరెడ్డి, మునికృష్ణారెడ్డి, అమిలినేని మధు, చెకూరి మధుశేఖర్, గోపినాధ్, మునికృష్ణారెడ్డి, సురేంద్రనాయుడు, సుబ్రమణ్యంరెడ్డి, కత్తి సుధాకర్, నాగూరు శ్రీనివాసులు, క్రిష్ణమనాయుడు, జగన్, రమణ, జనార్ధన్, రాజశేఖర్, తిమ్మిరెడ్డి, మోహన్‌రెడ్డి, ప్రకాష్, శివ, ఆనందనాయుడు, కళావతి, హేమలత, వాణి, ముంతాజ్ బేగం, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చిత్తూరు డెయిరీకి మంచిరోజులు



చిత్తూరు, డిసెంబర్ 14 ప్రభాతవార్త: జిల్లాలో పాడి రైతులకు ఓ సమయంలో ఆర్థిక అండ కల్పించిన చిత్తూరు డెయిరీ దీర్ఘకాలికంగా మూతపడిన పరిస్థితుల్లో ప్రస్తుత సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి డెయిరీ నిర్వహణను ఆమూల్ సంస్థకు అప్పగించి మళ్ళీ చిత్తూరు డెయిరీకి పూర్వవైభవం తీసుకు రావడానికి చర్యలు తీసుకొన్నారని రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ ఛైర్మన్ బుల్లెట్ సురేష్ పేర్కొన్నారు. చిత్తూరు డెయిరీ ఆమూల్ సంస్థలకు అప్పగిస్తూ మంత్రివర్గం తీసుకొన్న నిర్ణయంకు మద్దతునిస్తూ బుధవారం చిత్తూరు గాంధీ సర్కిల్, చిత్తూరు విజయా పాల డెయిరీ ఎదుట బుల్లెట్ సురేష్ ఆధ్వర్యంలో సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మేయర్ అముద, డిప్యూటీ మేయర్లు ఆర్.చంద్రశేఖర్, రాజేష్‌కుమార్‌రెడ్డిలు, చుడా ఛైర్మన్ పురుషోత్తంరెడ్డి, వైకాపా కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## రూ.3 వేల కోట్ల ఆస్తులను ఆమూల్‌కు కట్టబెట్టిన సిఎం

**- మాజీ మేయర్ కఠారి హేమలత ఆరోపణ**



చిత్తూరు, డిసెంబర్ 14 ప్రభాతవార్త:చిత్తూరు విజయ సహకార పాల డెయిరీకి సంబంధించి 3 వేల కోట్ల రూపాయల ఆస్తులను సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆమూల్ సంస్థకు ధారదాత్తం చేశారని మాజీ మేయర్ కఠారి హేమలత ఆరోపించారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆమె బుధవారం మాట్లాడుతూ ఎన్నికల్లో చిత్తూరు డెయిరీని పునః ప్రారంభిస్తామని హామీ ఇచ్చిన సిఎం వైఎస్ జగన్ ప్రస్తుతం ఇచ్చిన మాట తప్పి వ్యవహరించారని ఆరోపించారు. సిఎం తన కేసుల మాఫీ కోసం గుజరాత్‌లోని ఆమూల్ సంస్థకు ఏడాది ఒక కోటి రూపాయలకు చిత్తూరు డెయిరీని 99 సంవత్సరాల పాటు లీజుకు ఇవ్వడం దారుణమన్నారు. సిఎం తన సొంత ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు బెడుతున్నారన్నారు. 99 సంవత్సరాల పాటు డెయిరీని లీజుకు ఇవ్వడం జిల్లా పాడి రైతులను మోసం చేయడమేనని సత్వరం లీజును రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. చిత్తూరు కలెక్టరేట్‌కు సమీపంలో విజయ డెయిరీకి 33 ఎకరాల భూమి వుందని ఈ భూమిని స్వాహా చేయడానికి సిఎం కుట్ర పన్నారని ఆమె పేర్కొన్నారు. ఇక్కడ ఒక ఎకరా 15 కోట్ల రూపాయలకు పైబడి పలుకుతుందని, అలాగే వి.కోట, శ్రీకాళహస్తి, మదనపల్లి, పీలేరు, పిచ్చాటూరుల్లో డెయిరీకి ఐదు చిల్లింగ్ స్టేషన్లు వున్నాయని, జర్మనీ, జపాన్ నుండి తీసుకువచ్చిన సామాగ్రి విలువ 30 కోట్ల రూపాయలకు పైబడి వుంటుందన్నారు. చిత్తూరు డెయిరీలో దశల వారీగా 4 లక్షల పాల సేకరణ చేపడ్తామని ఆమూల్ సంస్థ చెప్పడం విడ్డూరంగా వుందన్నారు. ఆమూల్ సంస్థ సహకార డెయిరీలు, ప్రైవేటు డెయిరీల కంటే తక్కువ ధర చెల్లిస్తోందని ఆరోపించారు.

## భరత్‌చే రూ.కోటి విలువైన డ్రిప్ పరికరాలు పంపిణీ



శాంతిపురం, డిసెంబర్ 14 ప్రభాతవార్త : ఎపిఎంఐపి అధ్వర్యంలో కుప్పం నియోజకవర్గంలోని నాలుగు మండలాల పరిధిలో ఉన్న రైతులకు సుమారు 120 హెక్టార్లకు సంబంధించి కోటి రూపాయల విలువ చేసే డ్రిప్ పరికరాలను బుధవారం చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల పక్షపాతి సిఎం జగనన్న అన్నారు. పరికరాలు అవసరమైన రైతులు తమ పరిధిలో ఉన్న రైతు భరోసా కేంద్రాల్లో పాసు పుస్తకం, ఆధార్‌కార్డు, బోరు సర్వీసు, ఫోన్ నెంబరు తదితర వివరాలు అందించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు. ఐదు ఎకరాలు లోబడి ఉన్న వారికి 90శాతం రాయితీ అందిం చడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపిపి వసుంధర కోదండరెడ్డి, జడ్పీటిసి శ్రీనివాసులు, ఎడిహెచ్ కోటేశ్వరరావు, ఎపిఎంఐపి ఎపిడి రమణారెడ్డి, తహశీల్దార్ లోకేశ్వరరావు, ఎంపిడిఓ హేమమాలిని, ఉద్యానవన అధికారిణి డింపు ప్రియశ్రీ, ఎఓ అప్పోజి, ఆర్‌బికె అధికారి మనోజ్‌కుమార్, ఎంఐఎఓ శ్రీనివాస్, జ్యోతినాయుడు, మోహన్‌రాజ్, శ్రీనివాసులురెడ్డి, రైతులు పాల్గొన్నారు.